

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024



## మాది సాధింపుల ప్రభుత్వం కాదు... ప్రజల ఆకాంక్షలు సాధించే ప్రభుత్వం



* 100 శాతం గ్రామాలకు రక్షిత మంచి నీరు అందించిన రాష్ట్రం చేయడమే మా ముందున్న లక్ష్యం
* గత పాలకులు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకుండా కేంద్ర నిధులు వదిలేశారు
* రుషికొండ రాజప్రాసాదం డబ్బులతో ఓ జిల్లాను అభివృద్ధి చేయొచ్చు
* కాకినాడ మాఫియా స్వరూపం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలతో బయటపడుతోంది
* పంచాయతీరాజ్ శాఖలో అప్పులు చూసి... జీతం వద్దని చెప్పేశాను
* ప్రభుత్వ సిబ్బందితో సక్రమంగా పింఛన్లు పంపిణీ చేసి చూపించాం
* నాశనం అయిన వ్యవస్థలను బలోపేతం చేయడంపైనే దృష్టి
* గొల్లప్రోలులో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'రాష్ట్రాభివృద్ధి... ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను. ప్రజలంతా జనసేనను వంద శాతం విశ్వసించారు. వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే, ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇప్పుడు పాలనలోనూ అదే బలమైన సంకల్పాన్ని చేసుకుంటున్నాను. 100 శాతం గ్రామాలకు పూర్తిస్థాయి రక్షిత మంచినీటి పథకం అమలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయాలి. ప్రతి గ్రామం గొంతు తడవాలి.. ప్రతి ఇంటికి లోటు లేకుండా నీరు అందాలి. కాలుష్యపు నీరు లేకుండా ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి అన్నదే లక్ష్యమ'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు అన్నారు. మొన్నటి వరకు ఎన్నికల సమయంలో విమర్శలు, ప్రతివిమర్శలు అయిపోయాయి. ఇప్పుడు పూర్తిగా పాలనపారమైన సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందనీ, వాటిని గాడిలోపెట్టేందుకు పూర్తి స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. రూ.3 వేల పింఛనును రూ.4 వేలు చేశారు. ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు గత మూడు నెలలకు సంబధించిన రూ.3 వేలు కలిపి మొత్తంగా రూ.7 వేలు పింఛను ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు శ్రీమతి మేడిశెట్టి నాగమణి కి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాదకబాధకాలు తెలుసుకున్నారు. అనంతరం శ్రీపవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "నన్ను నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు వేవేల ధన్యవాదాలు. గెలవగానే పెద్ద ఊరేగింపు నిర్వహించాలని చాలామంది చెప్పారు. అయితే నియోజకవర్గానికి ఏదైనా మేలు కలిగించే విషయంతోనే వారి ముందుకు వచ్చి కృతజ్ఞత చెప్పుకోవాలనే తలంపుతో ఈ రోజు పింఛన్ల పంపిణీ కోసం నియోజకవర్గానికి వచ్చాను. నాకు సభలు, ఊరేగింపులు ముఖ్యం కాదు. నియోజకవర్గ ప్రజలంతా ఆనందంగా ఉండే పనులు చేసి, వారి మన్ననలు పొందడమే ముఖ్యం. ప్రతి నిమిషం రాష్ట్ర శ్రేయస్సు కోసం, క్షేమం కోసం పని చేస్తాను. రక్షిత మంచినీరు, ఉపాధి అవకాశాలు, సాగునీటి కాలువల పూడిక తీతలు వంటివి చేసి ప్రజలకు దగ్గర కావాలనేది నా ఆకాంక్ష.

*** పంచాయతీరాజ్ వ్యవస్థను నాశనం చేశారు**

కీలకమైన పంచాయతీరాజ్ శాఖను తీసుకొని ఆ శాఖలో జరిగిన ముఖ్య విషయాలను అధికారులను అడిగి తెలుసుకుంటుంటే గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు బయటపడుతున్నాయి. పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో, ఎలా దారి మళ్లించారో కూడా అంతుపట్టడం లేదు. లోతుల్లోకి వెళ్లి సమీక్షిస్తుంటే అధికారులు చెబుతున్న విషయాలు విస్తుగొలిపేలా ఉంటున్నాయి. చిన్నచిన్న మరమ్మతులకు, నిర్మాణాలకు వారు పెట్టిన ఖర్చులు దారణంగా ఉన్నాయి. పంచాయతీరాజ్ లో చక్కగా పని చేసే అధికారులున్నాయి. వారిని సరైన రీతిలో ఉపయోగించుకోవడంలోనే తప్పులు జరిగాయి. వీటిని సరిదిద్దాలి. పంచాయతీరాజ్ లో పునరుత్తేజం నింపాలి. సమగ్రంగా వ్యవస్థకు జీవం పోయాలి.

*** నా ఆఫీసుకి కొత్త ఫర్నిచర్ వద్దు... అవసరమైతే నేనే కొనుగోలు చేసుకొంటా**

సమీక్షల్లో భాగంగా ఒక్కో శాఖ ఆర్థిక స్థితిని పరిశీలిస్తుంటే అప్పులు పేరుకుపోయి ఉన్నాయి. పంచాయతీరాజ్ లో జరిగిన నిధుల దుర్వినియోగం, మళ్లింపు.. ఆ ఫలితంగా నిధుల లేమిని వాస్తవంగా చూసిన తర్వాత నాకు జీతం వద్దని అధికారులతో చెప్పాను. తొలుత జీతం తీసుకొని పని చేస్తాను అని చెప్పాను. అయితే అప్పులతో మునిగిపోయిన శాఖ బాధ్యతలు చూస్తూ నేను జీతం తీసుకోవడం భావ్యం కాదు అనుకున్నాను. నా క్యాంపు కార్యాలయానికి సైతం అధికారులు చిన్నచిన్న మరమ్మతులు అవసరం అవుతాయనిచెప్పినా, వద్దు అన్నాను. అప్పులు చేసి మరమ్మతులు చేయాల్సిన అవసరం లేదని చెప్పాను. కార్యాలయానికి కొత్త ఫర్నీచర్ కూడా పెట్టొద్దని చెప్పాను. నాకు ఏదైనా అవసరం అయితే నేనే ఫర్నిచర్ కొనుగోలు చేసి తెచ్చుకుంటాను. ప్రభుత్వం నుంచి మాత్రం ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదని చెప్పాను. హంగులు, ఆర్భాటాలు కాకుండా నాశనం అయిన వ్యవస్థలను తిరిగి సరిదిద్దాలనే సంకల్పంతోనే పని మొదలుపెట్టాను. దాని కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తాను. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గురించి లోతుగా తెలుసుకుంటున్నాను. తర్వాత దాన్ని ఎలా సరిదిద్దాలనే విషయాలపై ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తాను. దేశంలోనే అత్యుత్తమంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఉండాలనేది నా ప్రయత్నం.




*** పొల్యూషన్ ఆడిట్ లెక్కలు తీస్తున్నాము**

రాజకీయాల్లోకి డబ్బు కోసమో, పదవి కోసమో నేను రాలేదు. ప్రజల కోసం పని చేయాలనే దృఢమైన సంకల్పంతో వచ్చాను. ప్రజలు ఆశీర్వదించి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారు. నాకు రాజకీయాల్లో డబ్బు అవసరం లేదు. నా సొంత డబ్బులను ఖర్చుపెట్టుకొనే రాజకీయాలు చేశాను.. ప్రజలకు సాయం అందించాను. ఇప్పుడు కీలకమైన శాఖలు చూస్తూ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న వేళ ఒకటే చెబుతున్నాను. నా వైపు నుంచి అవినీతికి తావుండదు. దీనికి తగినట్లుగా అధికారులు పని చేయాలి. కీలకమైన పర్యావరణ శాఖను తీసుకున్నాం. దీనికి తగినట్లుగానే రాష్ట్రంలోని ఏ పరిశ్రమల నుంచి ఎంత మేర కాలుష్యం విడుదల అవుతుందనే ఆడిట్ లెక్కలు తీయిస్తున్నాం. పరిశ్రమల నిర్వాహకులే కాలుష్య నియంత్రణ చర్యలు అవలంబించేలా చేయాలి. కాలుష్యం తగ్గించేందుకు ఉన్న అవకాశాలు, కాలుష్యరహిత పరిశ్రమలను ప్రోత్సహించేలా పని చేస్తాం.

*** రుషికొండ తవ్వేసి రాజమహల్ కట్టారు**

అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో రూ.600 కోట్లు ఖర్చుపెట్టి రుషికొండను తవ్వేసి మరీ రాజమహల్ కట్టారు. ఇప్పుడు అది ఎందుకూ పనికిరాకుండా అయింది. ఖర్చుపెట్టిన డబ్బంతా బూడిదలో పోసిన పన్నీరే అయింది. గత ప్రభుత్వంలోని పెద్దలు చెబుతున్నట్లు విదేశీ అతిథుల కోసం కట్టామని చెబుతున్నారు. వారి కోసం ఇంత ఖర్చు చేయాల్సిన అవసరం ఏమిటి..? వైసీపీ ప్రభుత్వంలో విశాఖలో కట్టిన రాజప్రసాదం డబ్బుతో ఓ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమయ్యేది. ఓ జిల్లాకు పెట్టాల్సిన డబ్బు ఓ కోటకు పెట్టారు. ఇలాంటివి రాష్ట్రంలో ఎన్నో జరిగాయి. వాటిని తవ్వి బయటకు తీస్తుంటే విస్తుపోవడం మొదట మా వంతు అవుతుంటే... తర్వాత ప్రజల వంతు అన్నట్లు ఉంది. గత ప్రభుత్వంలో జరిగిన విచ్చలవిడి అక్రమాలకు తెరపడాలి. ప్రజలకు అవసరం అయ్యే మార్పులు అన్ని వ్యవస్థల్లో రావాలి. కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకం నిధులు కావల్సినన్ని ఉన్నాయి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలనే ఆశయంతో జల్ జీవన్ మిషన్ పథకం ఉంటే, దాన్ని గత రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేకపోయింది. గోదావరి పక్కనే ఉన్నా తాగునీరు సరిగా లేని చాలా గ్రామాలున్నాయి. కొల్లేరు సరస్సు చెంతనే ఉన్నా మంచి నీరు దొరకని కైకలూరు వంటి ప్రాంతాలున్నాయి.

కొనసాగింపు 2వ పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024












కేంద్ర పథకాన్ని ఉపయోగించుకొని దాహార్తి తీర్చాల్సిన ప్రభుత్వం ఆ నిధులను తెచ్చుకోవడంలో వెనుకబడింది. కేంద్ర పథకాలకు రాష్ట్రం కూడా తగినంత మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలనే నిబంధన ఉంటుంది. ఒక్కో పథకానికి ఒక్కోలా ఆ గ్రాంటు ఉంటుంది. దాన్ని గత ప్రభుత్వం ఇవ్వక వేల కోట్ల రూపాయల నిధులు వెనక్కు వెళ్లిపోయాయి. రూ.200 కోట్లు, రూ.400 కోట్లు ఇస్తే, వేయి కోట్లు వచ్చే అవకాశం ఉన్నా దాన్ని గత ప్రభుత్వం పట్టించుకోక కేంద్ర నిధులన్నీ ప్రజలకు అందకుండాపోయాయి. వివిధ కేంద్ర పథకాలకు రావల్సిన నిధులను గత ప్రభుత్వం చాలా వరకు తీసుకోలేకపోయింది.

* జవాబుదారీ పాలన అందిస్తాం

పాలన చేతికొచ్చింది అద్భుతాలు జరిగిపోతాయి అని చెప్పలేను కానీ.. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో సామాన్యుడికి అర్ధం అయ్యేలా పాలన ఉంటుంది. పూర్తిగా గాడి తప్పిన వ్యవస్థలకు జీవం పోయాలి. పాలనలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తాం. వారికి జవాబుదారీ పాలన అందిస్తాం. మంచినీరు, పారిశుద్ధ్యం లేని గ్రామాలను తీర్చిదిద్దడానికి మొదటి ప్రాధాన్యం ఇస్తాను. దీనికోసం పిఠాపురంలోనే మొదటి మోడల్ గ్రామాన్ని తీర్చిదిద్దుతాం. భారతదేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని నిలపాలనేదే నా కోరిక. దీనికి పూర్తిస్థాయిలో పనిచేస్తాను. పరిశ్రమలు, ఉపాధి కల్పన కోసం ఎన్.ఆర్.ఐలతోనూ మాట్లాడుతున్నాను. నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి ఫోకస్ తో పని చేస్తాను.

* వాలంటీర్లు లేకపోతే పనులు కావు అన్నారు

తాము నియమించిన వాలంటీర్లు లేకపోతే అసలు పింఛన్ల పంపిణీ అసాధ్యం అని గత ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పారు. అలాంటిది ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఈ రోజు వాలంటీర్లు లేకుండా సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల సిబ్బందిని ఉపయోగించుకొని ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ మొదలుపెట్టాం. సోమవారం సాయంత్రంలోగా పింఛన్ల పంపిణీ అయిపోతుంది. అరకొర మిగిలితే రేపు పూర్తి చేయాలని ఆదేశించాం. గత ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీ సమయంలో కొందరు వాలంటీర్లు లబ్ధిదారుల వద్ద రూ.100 తక్కువ కాకుండా తీసుకునేవారనే ఫిర్యాదులు గతంలో నాకు వచ్చాయి. ఇప్పుడు పూర్తిస్థాయిలో ప్రభుత్వ సిబ్బందితోనే పింఛన్లు పంపిణీ చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. వారు లబ్ధిదారుల వద్ద డబ్బు అడిగేందుకు అవకాశం కూడా ఉండదు. ఎందుకంటే వారు ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి బాధ్యత తీసుకుంటారు. వాలంటీర్లు లేకుండానే వ్యవస్థలతో పని చేయిస్తే ఎలా ఉంటుందో దీనివల్ల చేసి చూపించాం.

* తప్పు చేసిన వారికి శిక్ష పడాలి

నేను, శ్రీ చంద్రబాబు గారు మాట్లాడుకుంటున్నపుడు రాష్ట్రంలో మొదట వ్యవస్థలను బలోపేతం చేయాలని సమష్టిగా అనుకున్నాం. ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కాకినాడలో వరుస తనిఖీలు చేస్తున్నపుడు బయటపడుతున్న అక్రమ రేషన్ బియ్యం వైసీపీ మాఫియా ఎంత బలంగా ఉందో చాటిచెబుతోంది. నేను ఎన్నికలప్పుడు కాకినాడ మాఫియా గురించి చెప్పాను. ఇప్పుడు తనిఖీల్లో భాగంగా వేల మెట్రిక్ టన్నుల అక్రమ రేషన్ బియ్యం బయటపడుతుంటే ప్రజలు కళ్లారా చూస్తున్నారు. రేషన్ బియ్యం కోసం ప్రభుత్వం రూ.39లు రాయితీ భరిస్తోంది. ఆ సొమ్ము ప్రజలది. దాన్ని మాఫియా కొల్లగొడుతోంది. ప్రజాధనం ఎంత కొల్లగొట్టిందో శ్రీ మనోహర్ గారి పరిశీలనలో బహిర్గతం అవడం విస్తుగొలిపింది. ఇక కడపలో బైరెటీస్ గనులన్నీ గుల్ల చేసేశారు. అసలు కనివినీ ఎరుగని స్థాయిలో విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు బాధ్యులకు శిక్ష పడాలి. అధికారులు కూడా అర్థం చేసుకోవాలి. మాది సాధింపుల ప్రభుత్వం కాదు. ప్రజల ఆకాంక్షలు సాధించే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ప్రజలకు తెలియజెప్పాలి. ఆ బాధ్యత కూటమి ప్రభుత్వం మీద ఉంది.

* ప్రతీ రూపాయికీ సమాధానం చెప్పాలి

నేను సినిమాల్లో వచ్చిన రెమ్యునరేషన్ అకౌంట్లను ఎప్పుడూ క్షుణ్నంగా చూడలేదు. పన్ను ఎంత కట్టాలి..? ఎక్కడ సంతకం పెట్టాలి అని అడిగి ముగించేవాడిని. పాలనలోకి వచ్చాక ప్రజా ఖజానా నుంచి ఎంత మేర ప్రజాధనం వినియోగం అయింది.. పక్కదారి పట్టించారు... దుర్వినియోగం అనే అన్ని అంశాలను అధికారులు చెబుతుంటే గంటలకు గంటలు వాటిని పరిశీలిస్తున్నాను. వింటున్నాను. నాకున్న సందేహాలను మళ్లీ తీర్చాలని అధికారులను అడుగుతున్నాను. అధికారులు కూడా నన్ను వేరుగా అనుకోవద్దు. కచ్చితంగా ప్రజలకు చెందిన ప్రతి రూపాయికి సరైన సమాధానం చెప్పాలనే కాంక్షతోనే నేను ప్రతి విషయాన్ని తెలుసుకుంటున్నాను. రోడ్లు వేయాలని చూస్తే నిధులేవీ లేకుండా మొత్తం ఊడ్చేశారు. దీనిపై ప్రజలకు నిజానిజాలు తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరూ గర్వించేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. నేను రెండు తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తాను. రాష్ట్ర అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు వెళతాను. రేపటి తరాలకు భరోసానిచ్చేలా బాటలు వేస్తాను'' అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ, కాకినాడ జిల్లా కలెక్టరు శ్రీ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పిఠాపురం నియోజక వర్గం జనసేన సమన్వయకర్త శ్రీమర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బీజేపీ ఇంఛార్జి శ్రీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే శుభాకాంక్షలు

శతఘ్ని న్యూస్: పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళిపై విరుచుకుపడ్డప్పుడు డాక్టర్లు చేసిన సేవలు విస్మరించలేనివి. మన దేశంలో దాదాపు 1600 మంది వైద్యులు కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలి. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలి. అదే విధంగా రోగులు సైతం వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలి. అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసుపత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయి. ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణులు విన్నవించారు. వైద్యులకు రక్షణ కల్పించాల్సిన అంశాన్ని, వైద్య వృత్తిలో ఉన్నవారికి రక్షణ ఇస్తున్న చట్టం అమలు విషయాన్ని రాష్ట్ర కేబినెట్ ముందుకు తీసుకువెళ్తానని శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్సీగా జనసేన నేత పిడుగు హరిప్రసాద్




శతఘ్ని న్యూస్: ఎమ్మెల్యే కోటాలో భర్తీ చేయనున్న ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ఖరారయ్యాయి. జనసేన నేత శ్రీ పిడుగు హరిప్రసాద్, తెదేపా నేత శ్రీ సి.రామచంద్రయ్య పేర్లను ఏపీ అధికార కూటమి ఖరారు చేసింది.

శ్రీ పిడుగు హరిప్రసాద్ నేపథ్యం...

ఏలూరు కు చెందిన శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు డిగ్రీ వరకు అక్కడే చదివారు.. విజయవాడ సిద్దార్థ న్యాయ కళాశాలలో బి. ఎల్. పూర్తిచేశారు. లా చదివినప్పటికీ జర్నలిజం లో కొనసాగారు. ఆయనకు ప్రింట్ & ఎలక్ట్రానిక్ రంగంలో విశేషానుభవం ఉంది. సుమారు పాతికేళ్లపాటు మీడియా రంగంలో ఉన్నత స్థానాల్లో పనిచేశారు. ఈనాడు & etv2 లో ఆయన సుదీర్ఘకాలం సేవలు అందించారు. Maa TV లో న్యూస్ హెడ్ గా పనిచేశారు.. అనంతరం కొద్దికాలం Maha TV లో అసోసియేట్ ఎడిటర్ గా భాధ్యతలు నిర్వర్తించారు. తరువాత CVR health channel & CVR health magazine కు ఎడిటర్ గా, CVR. News TV కి కరెంట్ అఫైర్స్ హెడ్ గా ఏకకాలంలో పనిచేశారు. అనంతరం జనసేన ఆవిర్భావం తరువాత పార్టీ మీడియా హెడ్ గా, అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాజకీయ కార్యదర్శిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024




# పిఠాపురం వైపు ప్రపంచం చూసేలా మార్పు సాధించాలి



* ఎన్డీఏ కూటమి విజయానికి పిఠాపురం ఇచ్చిన భరోసా వెలకట్టలేనిది
* కాలం పెట్టిన పరీక్షలో వైసీపీ అహంకారంతో ఓడిపోయింది
* ఎవరి మీదా వ్యక్తిగత ద్వేషం ఉండదు
* శక్తివంచన లేకుండా ప్రజల కోసం పని చేయడానికే ప్రాధాన్యం
* గత ఐదేళ్లలో అన్ని శాఖల్లో చోటు చేసుకున్న అక్రమాలు, అవినీతి బయటపడుతున్నాయి
* 2047కు భారత్ విశ్వ గురువు కావాలి... అదే మన సంకల్పం కావాలి
* పిఠాపురం జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'పిఠాపురం ప్రజలు ఇచ్చిన బలం, భరోసా కేంద్రంలో ఎన్డీఏ కూటమికి అండగా నిలిచింది. పిఠాపురం ప్రజలు ఇచ్చిన గెలుపు గ్యారెంటీతోనే రాష్ట్రం మొత్తం కూటమి తరఫున తిరిగి ప్రచారం చేయగలిగాను. అందర్నీ ఏకం చేసి కూటమి విజయానికి కృషి చేయగలిగాను. పిఠాపురం ఇచ్చిన గొప్ప ధైర్యానికి నేను ఎన్నిసార్లు శిరస్సు వంచి నమస్కరించినా సరిపోదు' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. 2009లోనే పిఠాపురం నుంచి పోటీ చేయాలని చాలా మంది సూచించినట్లు తెలిపారు. రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు బలంగా నిలబడాలన్న సంకల్పంతో వచ్చాననీ, దానికి పిఠాపురం ప్రజలు ఇచ్చిన గొప్ప విజయం చిరస్మరణీయంగా నిలిచిందని చెప్పారు. సోమవారం సాయంత్రం గొల్లప్రోలులో పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "నా అంతర్మథనం మేరకే రాజకీయాలకు వచ్చాను. కష్టాల్లో ఉన్న సాటి మనిషికి ఎలా నిలబడాలి అన్నదే నా ప్రథమ సిద్ధాంతం. 2019లో ఓడిపోయినప్పుడు నేను ఎంత స్థిమితంగా రేపటి గురించి ఆలోచించానో, 2024లో విజయభేరీ మోగించినప్పుడు రేపటి గురించి అంతే స్థిమితంగా ఆలోచించాను. మొన్నటి ఎన్నికల ఫలితాలు వస్తున్న సమయంలో ఏం చేస్తున్నావని చాలా మంది అడిగారు. నేను ఆ రోజు ఒక్కడినే కూర్చుని పుస్తకం చదువుతున్నా. కూటమి విజయంపై పూర్తి విశ్వాసంతో ఉన్నప్పటికీ ఫలితాలు ఎలా వచ్చాయి.. కూటమిని ప్రజలు ఆశీర్వదించారా లేదా అన్న ఒక్క విషయం మాత్రమే చెప్పాలని సూచించాను. నా బాధ్యతలు నేను సంపూర్ణంగా నిర్వర్తించాను. భగవంతుడు ఏది ఇస్తే అది తీసుకుందామని అనుకున్నాను. నా ప్రజలు అఖండ విజయం అందించారు. పిఠాపురం ప్రజలు దేశ చరిత్రను తిప్పగలిగిన, లిఖించదగిన విజయం అందిచారు. కడ వరకు ప్రజల కోసమే పని చేస్తానని మాటిస్తున్నాను.

*** పిఠాపురానికి ఏమిచ్చావని లోపల ఉన్న పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తాడు**

ఊరేగింపులు, సభలు, సమావేశాలు పెట్టుకోవడం పెద్ద విషయం కాదు. ఇంత గొప్ప ఘన విజయం అందించిన పిఠాపురం ప్రజలకు నువ్వేమి ఘనంగా ఇచ్చావని లోపల ఉన్న పవన్ కళ్యాణ్ నన్ను నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటాడు. దీని కోసం నేను సగటు కూలీలా కష్టపడడానికి సిద్ధంగా ఉన్నాను. పిఠాపురాన్ని ఎవరూ చేయలేని అభివృద్ధి దిశగా నడిపిస్తాను. దేశ వ్యాప్తంగా పిఠాపురానికి గుర్తింపు తెచ్చిన రోజున గట్టిగా ఊరేగింపులు చేద్దాం. నియోజకవర్గం అంటే పిఠాపురంలా ఉండాలి అని దేశమంతా మాట్లాడుకున్నప్పుడు ఉత్సవాలు చేద్దాం. నియోజకవర్గం అద్భుతమైన మత సామరస్యానికి వేదిక. ఇక్కడ టూరిజం పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలు సృష్టించాలి. స్థానిక యువతకు ఉపాధి అవకాశాల్లో బలమైన ప్రత్యామ్నాయాలు ఉండేలా తీర్చిదిద్దాలి.

*** వైసీపీ పాలకులు అడ్డగోలుగా, నిర్లక్ష్యంగా పాలన చేశారు**

పంచాయతీరాజ్ శాఖ చాలా లోతైన శాఖ. గ్రామాలకు ఏం చేయవచ్చు అని అధికారులతో సమీక్ష చేస్తుంటే అభివృద్ధికి ఎన్నో అవకాశాలతోపాటు బోలెడు సమస్యలు కూడా కనిపిస్తున్నాయి. గత వైసీపీ పాలకులు పంచాయితీరాజ్ శాఖలో అవినీతి అక్రమాలు లెక్కలేనన్ని చేశారు. శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. కేంద్రం పరిధిలోని జల్ జీవన్ మిషన్ పథకంలో అపరిమిత నిధులు ఉన్నాయి. దానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మ్యాచింగ్ గ్రాంట్లు ఇచ్చి, కేంద్రం నిధులు తెస్తే తాగునీటి సమస్యలు పూర్తి స్థాయిలో తీరుతాయి. అయినా సరే గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. గత ఐదు సంవత్సరాల కాలంలో పంచాయితీ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వాటిని మెరుగుపర్చిన దాఖలాలు లేవు. రూ. 3 వేల కోట్లు పంచాయతీ రాజ్ శాఖలో బిల్లులు పెండింగ్ ఉన్నాయి. ఇంకా బోలెడన్ని లోపాలు గుర్తించాం. ఇవన్నీ తీరాలంటే అధికారుల సహాయసహకారాలు కావాలని స్పష్టంగా చెప్పాను. ప్రజలతో మమేకమై మరింత పని చేసేందుకు ప్రయత్నిస్తాను. నా హయాంలో పంచాయతీ రాజ్ శాఖ చాలా బలంగా పని చేస్తుంది. వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు రావాలి. పరిశ్రమలు రావాలి. ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలి. దీనికి త్రికరణ శుద్ధిగా పని చేసే నాయకుల సమూహం అవసరం. శ్రీ చంద్రబాబు గారి అనుభవాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం బలంగా ఉపయోగించాలనే తపనతోనే ఆయనకు మద్దతు ఇచ్చాం. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగిందంటే దీని వెనుక అపార అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు గారు లాంటి నాయకుడు ఎంత అవసరమో తెలుస్తోంది. ఎన్డీఏ కూటమికి ఆంధ్ర వెన్నుదన్ను అయ్యింది. నేను ఒక గొప్ప ఆశయం కోసం సంకల్పిస్తే ప్రజలంతా నాకు అండగా నిలచిన తీరు ఎప్పటికీ గుర్తుంటుంది. ఓ దాష్టిక పాలనకు గుండెలు ఎదురొడ్డి ధైర్యంగా నిలబడింది జనసేన పార్టీ వీర మహిళలు, జనసైనికులే. వారి తెగువ 5 కోట్ల మంది ఆంధ్రులకు ధైర్యం ఇచ్చింది. జనసేన కార్యకర్తలు బయటకు వచ్చి పోరాడిన తర్వాతే మాకు కూడా ధైర్యం వచ్చిందని ఇతర పార్టీల నాయకులు చెబుతుంటే నాకు కూడా మన బలం ఎంతో తెలిసింది. జనసేన నాయకులు లేని ఊరు ఉండవచ్చు గాని, జనసైనికులు, వీర మహిళలు ఉండని ఊరు ఉండదు. పిఠాపురంలో త్వరలో స్థలం తీసుకుని ఇల్లు కడతాను.

*** వైసీపీ కాలం పెట్టిన పరీక్షలో ఓడిపోయింది**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం ప్రతిపక్షం లేదు. ప్రజల బాధలను, సమస్యలను నిర్మాణాత్మకంగా మనమే అసెంబ్లీలో ప్రస్తావించాలి. యుద్ధం చేసి ఓడిపోయిన వారిని కూడా గౌరవించే గొప్ప మనసున్న దేశం మనది. లొంగిపోయిన వారిని గౌరవించిన సంస్కృతి మనది. విజయం వచ్చినప్పుడు తల ఎగరేయకు. అపజయం వచ్చినప్పుడు కుంగిపోకు. 2019లో – కాలం వైసీపీవాళ్ళకు 151 సీట్లు ఇచ్చి పరీక్ష పెట్టింది. ఆ పరీక్షకు వాళ్లు తట్టుకోలేకపోయారు. అన్నింటికీ మేము అతీతులం అనేలా ప్రవర్తించారు. దీంతో కాలం పెట్టిన పరీక్షలో వారు ఓడిపోయారు. ఓటమిలో ఉన్నవారిని మనం హేళన చేయాల్సిన అవసరం లేదు. నేను ఎవర్నీ వ్యక్తిగతంగా దూషించను. ఆ సమయం కూడా నాకు లేదు. నేను మొదట్నుంచి వైసీపీ నాయకులపై వ్యక్తిగత కక్ష ఉందని చెప్పలేదు. వారి విధానాల మీదే మనం పోరాడాం. మనం ఏది ఇస్తే అదే తిరిగి వస్తుందంటారు. నేను ప్రేమను ఇస్తున్నాను. అదే నాకు తిరిగి వస్తుందని నమ్ముతున్నాను.

*** వైసీపీ అవినీతి నేపాల్లో దొరికింది**

అటవీ శాఖపై ఇటీవల సమీక్ష నిర్వహించినప్పుడు శేషాచలం అడవుల్లో లభించే ఎర్రచందనం కొట్టివేసి ఆ దుంగలను వైసీపీ హయాంలో దేశం దాటించి నేపాల్లో దొరికిపోయిన ఫైల్ నా ముందుకు వచ్చింది. అక్కడి నుంచి ఎర్ర చందనం విడిపించేందుకు కిందా మీద పడుతున్నాం. వైసీపీ హయాంలో అన్నీ అక్రమాలే జరిగాయి. ఒక్కొక్కటీ బయటకు వస్తుంది. అక్రమ బియ్యం మాఫియా కాకినాడలో ఎంత పేరుకుపోయిందో మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారి తనిఖీల్లో బయటపడుతోంది. భారీగా బియ్యం నిల్వలు బయటపడ్డాయి. దాని వెనుక ఉన్న సూత్రధారులను పట్టుకోవాలి. గనులు, ఇసుక, అడవులు ఇలా సహజ సంపదలన్నీ వైసీపీ హయాంలో దోపిడికీ గురయ్యాయి. ఒక్కోదానిపై దృష్టిపెడుతున్నాం. నాకు ప్రతి రోజు, ప్రతి గంటా కీలకమే. పని చేస్తేనే రాష్ట్ర భవిత. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఐదేళ్లు శక్తి వంచన లేకుండా పని చేస్తాను.

*** వంద శాతం స్ట్రయికింగ్ రేట్ పార్టీగా పేరొచ్చింది**

పిఠాపురం ప్రజలు ఇచ్చిన గొప్ప భరోసాతో ఎన్నికల రణ క్షేత్రంలో దిగిన నాకు గొప్ప విజయం అందించారు. చరిత్రలో లేనట్టుగా 100 శాతం స్ట్రయికింగ్ రేటు విజయంతో జాతీయ స్థాయిలో చర్చించుకునే గొప్ప విజయం ఇచ్చారు. ప్రజల కోసం నిలబడాలని పార్టీ పెడితే దానిని ఆదిలోనే తుంచేయాలని చాలా మంది ప్రయత్నించారు. పార్టీని చంపేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. ఎన్నికల కమిషన్ కు రకరకాల ఫిర్యాదులు, ఆరోపణలు వెళ్లాయి. అన్ని బాలారిష్టాలు దాటుకుని తల్లి యశోద దగ్గరకు చేరిన శ్రీ కృష్ణుడిలా ఈ రోజు జనసేన పార్టీ అధికార పార్టీగా గుర్తింపు పొందింది.

*** ఒక వజ్ర సంకల్పం తీసుకుందాం**

2047కి భారత్ సూపర్ పవర్ కావాలి. అరబిందో కోరుకున్నట్టు భారత్ విశ్వ గురువు కావాలి. భారత దేశానికి తలమానికం రాష్ట్రం అయితే రాష్ట్రానికి తలామానికం పిఠాపురం కావాలి. భారత దేశ శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి తెలియచెప్పేలా సకల గురువులు విశ్వ గురువు భారత దేశం వైపు తిరిగి చూసేలా ఈ వజ్ర సంకల్పం తీసుకుందాం. 2047 సూపర్ పవర్ అయ్యే భారత దేశానికి బీజం పిఠాపురంలోనే పడాలి. నేను ఇక్కడ మన నాయకులను నియమించాను. వారు సమన్వయ బాధ్యతలు చూసుకుంటారు. కష్టపడే కార్యకర్తలను ప్రతి ఒక్కరినీ గుర్తించాలని సూచించాను... పవన్ కళ్యాణ్ అనే నేను పిఠాపురం అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిరంతరం తాపత్రయపడతానని, ఆఖరి శ్వాస వరకు దాని కోసం పని చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి శ్రీ వేములపాటి అజయ్ కుమార్, పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024




## బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్ లను విప్ పదవుల్లో నియమించమని లేఖ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీకి చెందిన ఇద్దరు శాసనసభ్యులను అధికారిక విప్ లుగా ప్రకటించమని కోరుతూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు గౌరవ ముఖ్యమంత్రి, శాసనసభాపక్షం నాయకులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి నేడు లేఖ రాశారు. నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ (బి.సి.), రైల్వే కోడూరు శాసనసభ్యులు శ్రీ అరవ శ్రీధర్ (ఎస్.సి.)లను విప్ లుగా నియమించమని ఆ లేఖలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరారు.

## కూటమి ప్రభుత్వం మొదటి నెల నుంచే ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం



శతఘ్ని న్యూస్: సింగనమల నియోజకవర్గం, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు పింఛను పెంపు కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, 4000 రూపాయలు పెన్షన్ పెంపు దివ్యాంగులకు రూ.3000 నుంచి ఒకేసారి రూ.6000 చేసిన కూటమి ప్రభుత్వం. పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల అదనపు ఖర్చు. ఈ సందర్భంగా వృద్ధులు వితంతువులు వికలాంగులు అందరూ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు. తెలియజేశారు ఈ సందర్భంగా సింగనమల నియోజకవర్గం సింగనమల మండలం కల్లుమడి గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అలాగే ఇక్కడికి వచ్చిన వృద్ధులకు టిఫిన్ మరియు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి, జనసేన పార్టీ నాయకులు మధు, శేషు, రాము, నరేష్, మహేష్, గణేష్ తదితరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న బ్రహ్మసముద్రం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా, సోమందేపల్లి మండలం, బ్రహ్మసముద్రం గ్రామపంచాయతీ ఆంధ్రప్రదేశ్ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చేపడుతున్న ఎన్టీఆర్ పెన్షన్ కానుక ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత రూపాయలు 3000 నుంచి 4000 వరకు మొత్తం 7000 పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఇందులో జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సచివాల సిబ్బంది పాల్గొన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీరిద్దరి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి పెన్షన్ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. వృద్ధులు వికలాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ మహేష్ టిడిపి యువ నాయకుడు ఆది ఆంజనేయులు రమేష్ హనుమంతప్ప శ్రీరాములు జనసేన నాయకులు టిడిపి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## పేపకాయలపాలెం గ్రామంలో పించన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య, వితంతువు మరియు వికలాంగులకు ఇస్తున్న 7 వేలు పింఛన్ కార్యక్రమాన్ని కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు కరప మండలం పేపకాయలపాలెం గ్రామంలో కరప మండల సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి మద్దూరి స్వామి, టిఎన్టియుసి కార్యదర్శి పేపకాయల సత్తిబాబు, కరప జనసేన నాయకులు యాళ్ళ వీర వెంకట సత్యనారాయణ, కరప మండల ఉపాధ్యక్షుడు సైనవరపు భవాని శంకర్, యువ నాయకులు ముద్రగడ రమేష్, మాజీ ఎంపీటీసీ పంపన సత్య, మేడిశెట్టి శ్రీను, తదితర నాయకులు పాల్గొని పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఏటుకూరు గ్రామములో ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పింఛన్లు పంపిణీ



శతఘ్ని న్యూస్: గుంటూరు, ఏటుకూరు గ్రామములో ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్లె రామాంజనేయులు బూరగడ్డ నారాయణమ్మ, అములోతు వెంకటరమణ, బూరగడ్డ అనసూర్యమ్మలకు 7000/- నగదు ఫించన్ అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్లె రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. మొట్టమొదటిసారిగా ఫించెన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినది ఎన్టీఆర్ అని అన్నారు. (ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానం ప్రకారం గత మూడు నెలలు కూడా 3000/- రూపాయలు కలిపి ఇవ్వడం జరిగింది). నేడు ఏకంగా 4000/- రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్న మహానుభావుడు ముఖ్యమంత్రి మాన్యశ్రీ చంద్రబాబు నాయుడు అని అన్నారు. వృద్దులు, వికలాంగులు, ట్రాంజెండర్లు, తదితర అరుహులైన అందరికి అందరికీ ఇవ్వడం వారి కళ్ళల్లో ఆనందం చూడటం చాలా సంతోషంగా ఉందని రామాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి దాసరి లక్ష్మి దుర్గ, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టి సమన్వయకర్త నాగేశ్వరరావుగారు, జనసేన పార్టి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, వాసు, ఉదయ్ చంద్రరావు, శ్రీనివాసరావు, నవీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కండేయలు, అమర్ నాథ్, పూర్ణ, నాగేశ్వరరావు, సిరియోలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కితలంజి పంచాయతీ పరిధిలో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, డుంబ్రిగుడ మండలం, కితలంజి పంచాయతీ పరిధిలో ఎన్డీఏ ప్రభుత్వం కొత్తగా వచ్చి పెన్షన్ దారులకు ఏదైతే మాట ఇచ్చి ఉన్నారో అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడిగా ఎన్టీఆర్ పెన్షన్ పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సోమవరం కితలాంగి పంచాయతీలో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బంగరు రామదాసు ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా సమీక్ష కార్యదర్శి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వం దశలవారీగా పెన్షన్ లబ్ధిదారులకు 3000 రూపాయిలు ఇచ్చేవారు. కావున ప్రజలు కూడా గమనించాలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకొని పెన్షన్ లబ్ధిదారులకు మాట ఇచ్చిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిర్ణయం తీసుకొని 4000 రూపాయి పెన్షన్ పెంచడం జరిగింది. అదేవిధంగా మూడు నెలల పెంచిన పెన్షన్ ఈ నెలలో 7000 గా ప్రతీ పెన్షన్ లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుంది. ఆగస్టు నెల నుంచి గ్రామములో ప్రతి ఇంట్లో పెన్షన్ లబ్ధిదారులకు నాలుగువేలు పెన్షన్ అందిస్తారని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ సంయుక్త కార్యదర్శి బంగారు రామదాసు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు అలాగే టిడిపి నాయకులు కొల్లూరి ప్రసాద్ ఎస్టీ సెల్ కమిటీ సభ్యుడు తెలుగుదేశం పార్టీ వంతల చంటి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తీమిడిలో పెంచిన పెన్షన్లు పంపిణీలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులు




శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట, సోమవారం తీమిడిలో పెంచిన పెన్షన్లు పంపిణీలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వము కన్నా కూటమి ప్రభుత్వము 1000 రూపాయలు అదనంగా పెన్షన్ పెంచి, వికలాంగులకు3 వేలను 6వేల రూపాయలకు పెంచి, పేదల ప్రభుత్వమని నిరూపించారన్నారు. సంక్షేమముతో పాటు అభివృద్ధి యువతకు ఉపాధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమములో ఈ.ఓ.పీ.ఆర్.డి లక్ష్మి, గ్రామ కార్యదర్శి రంగారావు సర్పంచ్ త్రినాదమ్మ ఉపసర్పంచ్ బి.స్వామి నాయుడు గ్రామ పెద్దలు వబ్బిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహద పడతాయి: కోన కృష్ణారావు



శతఘ్ని న్యూస్: పలాస, 100% స్ట్రైక్ రేట్ తో పోటీ చేసిన అన్ని సీట్లు గెలుచుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేసి పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు చేపట్టినందుకు తమ వంతు బాధ్యతగా తమ అభిమాన నాయకుడి శాఖకు సంబంధించిన సహకారం ఇవ్వాలి అని పలాస నియోజకవర్గంలో జనసైనికులు వచ్చే ఐదు సంవత్సరాలలో లక్ష మొక్కలు నాటడమే ధ్యేయంగా జనసైనికులు కలిసి పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీగా ఏర్పడి ఈ మహోన్నతమైన కార్యక్రమానికి పలాస–కాశీబుగ్గ నెహ్రూ పార్క్ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మా అభిమాన నాయకులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంతో పాటు పర్యావరణ శాఖను ఇవ్వటంతో ఆయన ఆశయాలకు అనుగుణంగా మా వంతు బాధ్యతగా పవన్ కళ్యాణ్, జనసేనే ప్రాణంగా జీవించే మాకు అయన శాఖకి సంబంధించి ఏదో ఉడతా సహాయంగా మా తరపు నుంచి భాద్యతగా తీసుకుని పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీ–పలాస ఏర్పడి వచ్చే ఐదు సంవత్సరాలు విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిత్యం చేపట్టి పలాసలో పర్యావరణ పరిరక్షించే బాధ్యత తీసుకున్నాం అని, గత అయిదు సంవత్సరాలు పర్యావరణం ప్రతికూల కార్యక్రమాలు గత ప్రభుత్వ హయాంలో చేశామని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వంలో కూడా పలాసలో వచ్చే ఐదు సంవత్సరాలు విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమలు చేపట్టి పలాస ప్రజలకి క్లీన్ అండ్ గ్రీన్ పలాస కలని నిజం చేసే దిశగా జనసైనికులం అంత కలిసి పని చేస్తాం అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలాస పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ గ్రీన్ ఆర్మీ శాశ్వత గౌరవ అధక్ష్యులు కోన కృష్ణారావు, అధక్ష్యులు గిరీష్, ఉపాధ్యక్షులు ప్రదీప్, పట్టి ఉదయ్ కిరణ్, కిషోర్, కోశాధికారి సంకు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి దీన బంధు పాత్రో, జాయింట్ సెక్రటరీలు కిరణ్, కార్తీక్, అజయ్, ఉల్లాసపేట శ్రీను, సభ్యులు హేమ, రఘు, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ గంగాణమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, జీలుగుమిల్లి మండలం, పి . అంకంపాలెం పంచాయతీలో శ్రీశ్రీశ్రీ గంగాణమ్మ అమ్మవారి జాతరలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొనడం జరిగింది. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పండగగా, అంకంపాలెం గ్రామస్తులు తెలియజేస్తూ గ్రామంలో కొలువైన శ్రీ రాములవారి ఆలయంకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని స్వాగత–సత్కారాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండల నాయకులు, కార్యకర్తలు, వేలసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చెరుకూరులో పింఛన్లు అందించిన అధికారులు మరియు కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: కొండెపి, ఎన్నికలకు ముందు ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పింఛన్లను ప్రకాశం జిల్లాలో కొండపి నియోజకవర్గంలో పొన్నలూరు మండలంలో చెరుకూరు గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, చెరుకూరు టిడిపి నాయకులు దాసరి తిరుపతయ్య, నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా ప్రతి నెల 4000 రూపాయలు పింఛను అందజేస్తూ, పెంచిన గత మూడు నెలలకు 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు పింఛన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారు. అర్హులైన వాళ్ల ఇంటింటికి వెళ్లి నాయకులు అధికారులు పింఛన్ అందించడంతో ఎంతో ఆనందంగా ఉన్నారు, గత మూడు నెలలుగా బ్యాంకులు చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు పడ్డారు, భారతదేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా జులై 1వ తేదీన 4408 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉమ్మడి ప్రభుత్వం స్వయంగా అధికారులు మరియు నాయకులు ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దకే అందిస్తున్నాము, నిజంగా ఈరోజు పెన్షన్ల పండగే అంటూ జనసేన పార్టీ కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.

## కిమ్మి గ్రామంలో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, కిమ్మి గ్రామంలో పల్లెల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బిజెపి పెద్దలకు కిమ్మి గ్రామం తరుపున పండగ వాతావరణంలో మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం తెలతెలవారుతుండగా పింఛన్ల పంపిణీకి కదిలిన అధికారగణం ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి అవ్వా ఇదిగో పింఛన్ సొమ్ము రూ 7వేలు, తాతా ఇదిగో రూ 7వేలు అంటూ అధికారులు అందిస్తున్న వేళ అవధులు లేని అవ్వాతాతల ఆనందహేల, పెరిగిన పింఛన్ రూ. 4 వేలు, మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం రూ.7వేలు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అవ్వాతాతలు, అక్క చెల్లెమ్మలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మొదటి నెలలోనే నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీలకు ప్రజలు జేజేలు పలుకుతూ ధన్యవాదాలు తెలుపుతున్న పింఛన్ లబ్దిదారులు. పింఛను అందుకున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న కిమ్మి గ్రామ టీడీపీ నాయుకులు వాన రాంబాబు కొంచాడ రామకృష్ణ ఆలుబిల్లి ఉమమహేశ్వరరావు అలుజు విష్ వాన తవిటి నాయుడు బీజేపీ నాయుకులు కోడి వాసుదేవరావు జనసేన నాయుకులు రౌతు గోవింద రావు, అలుజు శ్రీనువాస రావు, గొండేల రవి కుమార్, రౌతు శ్రీధర్, రౌతు పోలిరాజు, రౌతు గణపతి రావు, దండాసి రవి, గోండేల చంటి మరియు వీరఘట్టం జనసేన మండల నాయుకులు మత్స పుండరికం ఉమ్మడి శ్రీకాకుళం కార్యదర్శి బాబ్బాది పకీర్ నాయుడు జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మరియు కిమ్మి గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

శతఘ్ని న్యూస్: అల్లూరి జిల్లా, పెదబయలు మండలం, వనబంగి పంచాయతీ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ కూటమి ప్రభుత్వమని పేదవాళ్లకండగా ఉంటుందని, పేదవాడికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటుందని, కష్టాల్లో ఉన్నప్పుడు ముందుగా గుర్తించేది జనసేన కూటమి ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున, జనసేన, టిడిపి, అభిమానులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024





## జనసేన న్యూజిలాండ్ కూటమి విజయయోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: న్యూజిలాండ్, జనసేన న్యూజిలాండ్ ఆధ్వర్యంలో కూటమి విజయయోత్సవ వేడుకలు 28 జూన్ శనివారం రోజున ఆక్లాండ్ బ్లాక్హౌస్ బే కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో జనసేన 21 ఎమ్మెల్యే మరియు 2 ఎంపి స్థానాలలో 100 శాతం స్ట్రైక్ రేటుతో ఘనవిజయం సాధించినందుకుగా విజయోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో జనసైనికులు వీరమహిళలతో పాటు న్యూజిలాండ్ టీడీపీ మరియు బీజేపీ కార్యకర్తలు, కమ్యూనిటీ లీడర్స్ పెద్ద ఎత్తులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ జూమ్ కాల్ లో పాల్గొని అధినేత పవన్ కి పిఠాపురంలో ఎన్నికల చీఫ్ ఎలెక్షన్ ఏజెంటుగా ఆయన అనుభవాలను అందరితో పంచుకున్నారు.







## సర్వేపల్లిలో పింఛను పంపిణీ



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం–జనసేన–బిజెపి ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జూలై 1వ తారీకున పెంచిన పించను 4000/– రూపాయలు ఏప్రిల్, మే, జూన్ నెలల పెంచిన బకాయి పింఛను 3000/– రూపాయలు కలిపి 7000/– రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులతో పాటు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## శ్రీకాకుళం కార్పొరేషన్లో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం నియోజకవర్గం, శ్రీకాకుళం కార్పొరేషన్ 22 వ డివిజన్ చంపాగళ్ళవీధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను శ్రీకాకుళం కార్పొరేషన్లో లబ్దిదారులకు శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, సోమవారం శ్రీకాకుళం కార్పొరేషన్ 22 వ డివిజన్ చంపాగళ్ల వీధిలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లను లబ్దిదారులకు అందజేయడం జరిగింది. శ్రీకాకుళం నియోజకవర్గం ఎమ్మెల్యే గోండు శంకర్, జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ ఈ సందర్భంగా పెన్షన్ లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం–జనసేన–బిజెపి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సార్వత్రిక ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఈరోజు వికలాంగులకు 6000 వృద్దులకి మరియు పెన్షన్ దారులకు 4000 మరియు ఏప్రిల్, మే, జూన్, పెంచిన 1000 పెన్షన్ తో కలిపి 7000 రూపాయలు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వంలో 250 చొప్పున కాకుండా ఏకంగా 1000 ఒకేసారి పెంచి ఇవ్వడం జరిగిందంటే తెలుగుదేశం–జనసేన–బిజెపి కూటమి ప్రభుత్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పారంటే చేస్తారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలందరికీ మంచి మేలైన సేవలందించటమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తూర్పుకాపు సాధికారత కన్వీనర్ పాండ్రంకి శంకర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, టిడిపి జిల్లా నాయకులు పివి రమణ, టిడిపి దమ్మలవీధి ఇంచార్జ్ మైలపల్లి నర్సింహామూర్తి , టిడిపి మాత్సకారం నాయకురాలు మైలపల్లి మహాలక్షి, జనసేన జిల్లా కార్యదర్శి ఉదయశంకర్, జనసేన శ్రీకాకుళం కార్పొరేషన్ నాయకులు పాండ్రంకి రాజేష్ నాయుడు, జనసేన జిల్లా నాయకులు మామిడి విష్ణు, ముంగి రాజేష్, ప్రభ, స్థానిక డివిజన్ సచివాలయ ఉద్యోగులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొవ్వూరులో పెన్షన్ పంపిణీ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు మండలం, ఐ.పంగిడిలో మధ్యంతర వార్డు ఎన్నికల్లో గెలిచిన జనసేన వార్డు నెంబరు శ్రీమతి కొడమంచిలి నాగమణితో ఉదయం 5–30 గంటల సమయంలో పెన్షన్ ఇవ్వడానికి సచివాలయం సిబ్బందితో జనసేన–టిడిపి–బిజెపి నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ వ్యవస్థాపకుడు, ఎక్స్ ఎంపిపి, ఎక్స్ సర్పంచ్ జనసేన నాయకులు పికే రంగారావు, కొప్పాక విజయ్ కుమార్, వాసిరెడ్డి వేంకటేష్, మడిచర్ల నాగరాజు, పూటి జగదీష్, జనసేన ఏకైక వార్డు నెంబరు శ్రీమతి కొడమంచిలి నాగమణి, మొదలైన జనసైనికులు అలాగే వీర్రాజు మొదలైన టిడిపి నాయకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది. మధ్యాహ్నం 1గంట సమయం నాటికి గ్రామంలో 90శాతం పెన్షన్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ కార్యక్రమంలో ముందుండి నడిపించిన నాయకులకు కూటమి ప్రభుత్వానికి సహకరిస్తున్న వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చైతన్య కార్యక్రమం

శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట, తిమిడి గ్రామములో డయోరియా డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో చైతన్యం కలిగించడానికి బొద్ద పీ.హెచ్.సి. వైద్య సిబ్బంది తిమిడి గ్రామ పెద్దలు సంయుక్తంగా అన్ని వీధులలో ర్యాలీ నిర్వహించారు. కరపత్రాలు పోస్టర్లు పంపిణీ చేశారు. మందులు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు రోగులకందించారు. ఈ కార్యక్రమములో బొద్ద పీ.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రమాదేవి, హెల్త్ సూపర్ వైజర్స్ తిమిడి ఎంపీహెచ్ డాక్టర్ లావణ్య ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది, గ్రామ సర్పంచ్ త్రినాధ్ జనసేన నియోజకవర్గ నాయకులు సన్యాసి నాయుడు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 02 జూలై 2024




# నాదెండ్ల భాస్కరరావు, మనోహర్లకి శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి





శతఘ్ని న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు 90 వ పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అనంతరం ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర నూతన ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి అయిన నాదెండ్ల మనోహర్ ని కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కొల్లా శంకర్, అడబాల షణ్ముఖ, విజయ్, కామేశ్వరరావు, పులగం సుబ్బు తదితరులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## చంద్రబాబు మరియు పవన్ కళ్యాణ్ ల ఫోటోలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బోనెల



శతఘ్ని న్యూస్: పార్వతీపురం, నర్సిపురం గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగ చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఫోటోలకి ఉమ్మడి ఎమ్మెల్యే బోనుల విజయ్ చంద్ర పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల అధ్యక్షురాలు ఆగూరు మణి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నర్సిపురం గ్రామం జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, ప్రభుత్వ ఆదేశానుసారం నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నెలకు 4000 పింఛనుతో పాటుగా మరో 3నెలలకు అదనముగా నెలకు 1000 చొప్పున ఇస్తామన్న మాట ప్రకారం మొత్తం 7000 రూపాయలను లబ్దిదారులకు ఇప్పలవలస గ్రామంలో పింఛను పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ శ్రీనివాసరావుతో పాటుగా పాల్గొన్న జనసేన ఐటీ కో-ఆర్డినేటర్ సత్యన్నారాయణతో పాటుగా తెదేపా నాయకులు సూర్యనారాయణ, శ్రీరాములు, వెంకటనాయుడు, సివున్నాయుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



శతఘ్ని న్యూస్: కొనకన మిట్ల, సోమవారం మూగచింతల గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన యన్.టి.ఆర్ భరోసా ఫించన్ కార్యక్రమంలో (ఒక నెలకు అదనంగా పెంచిన 1000 /- కలుపుకొని ఒక నెల 4000 + అరియర్స్ 3000 = మొత్తం 7000/- మొత్తం కలిపి) ఏడు వేల రూపాయలు ఎన్.డి.ఏ కూటమి నాయకులు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా బిజెపి నాయకులు ఎద్దుల ప్రసన్నాంజనేయులు, కే.కే. మిట్ల మండల అధ్యక్షులు కిలారి శ్రీనివాసరావు, గుమ్మాల సుబ్బారావు తదితరులు సచివాలయం సిబ్బందితో కలసి పాల్గొని అర్హులైన వారికి పింఛన్ పంపిణీ చేశారు.

## పప్పిరెడ్డపల్లె గ్రామంలో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: మదనపల్లె, పప్పిరెడ్డపల్లె గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కూటమి శాసనసభ్యులు షాజహాన్ బాషా, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రదన కార్యదర్శి జంగాల శివరాం పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో ప్రారంభమైన, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం చూసే ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. మేనిఫెస్టోలో చెప్పినట్లు పింఛను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇకపై నెల నెలా 4000 ఇస్తున్నాం. ఇది దేశ చరిత్రలోనే సంచలనం. అలాగే దివ్యాంగులకు 3000 పెంచి ఇకనుంచి 6000 ఇస్తున్నాం. ఏప్రిల్ నెల నుంచే పింఛన్ పెంపును వర్తింపచేస్తామని, కూటమి ప్రభుత్వం మాట ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు కూడా ఈ పెంపును వర్తింపజేసి, మూడు నెలలకు పెంచిన రూ 3,000, జూలై నెల పింఛన్ రూ 4,000 కలిపి మొత్తం 7,000 రూపాయలు పెన్షనర్లకు ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది.

## గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠిని కలిసిన చిల్లపల్లి శ్రీనివాసరావు

శతఘ్ని న్యూస్: గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠిని మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు సోమవారం కలవడం జరిగింది. గుంటూరు రేంజ్ ఏరియాలో మాదక ద్రవ్యాలను నిర్మూలించే విధంగా ఉక్కు పాదం మోపాలని, గత ప్రభుత్వం నుండి దిగ జారిపోయిన శాంతి భద్రతలను కాపాడాలని కోరటం జరిగింది. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో గంజాయి వంటి మారక ద్రవ్యాలకు చిన్న వయసు పిల్లలు కూడా వ్యసనంగా మార్చుకోవటం ఆందోళన కరమైనదని చెప్పటం జరిగింది. సదరు మాదక ద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవటం ద్వారా సమాజంలో జరిగే ఎన్నో నేరాలను ఆపడం సులభమవుతుంది అని తెలియచేయటం జరిగింది.



## శంఖవరం ఎంపీడీవోకి జనసేన వినతి



శతఘ్ని న్యూస్: పిఠాపురం, సోమవారంనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో శంఖవరం గ్రామ జనసేనపార్టీ తరపున అర్జీనందించారు. శంఖవరం గ్రామంలో పంచాయతీ కాలువల మురుగునీరు, వర్షపునీరు ఆర్ అండ్ బి రోడ్డుపైకి రావడం వల్లన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయంను తెలియజేస్తూ ఆ సమస్యను తొలగించమని ఎంపీడీవో శంఖవరం వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేకల కృష్ణ, కర్రి రమేష్, సకిరెడ్డి బాబి, కర్రి వినోద్, ప్రగడ ప్రసాద్, మేకల కోటేశ్వరరామ్, కర్రి దుర్గప్రసాద్, కర్రి సురేష్, సతీష్, దుర్గయ్య, కుర్రే గుర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024





## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మడి కాశీనాథ్



శతఘ్ని న్యూస్: మార్కాపురం, ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మార్కాపురం పట్టణం 21వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 3,000 రూపాయలు ఉన్న వృద్ధులు, వితంతువుల పెన్షన్లను ఒకేసారి 4,000 రూపాయలకు పెంచారని, అదే విధంగా గత మూడు నెలల నుండి ఉన్న బకాయిలు మొత్తం కలిపి 7,000 రూపాయలు పంపిణీ చెయ్యడం, అలాగే 4,000 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్లను 6,000 రూపాయలకు పెంచడం ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, తిరుపతయ్య, మట్టం.శ్రీనివాసులు, ఇ.శ్రీనివాసులు, ఇ.పిచ్చయ్య, అనిల్ సింగ్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపవరం గ్రామంలో పెన్షన్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: కొవ్వూరు, కాపవరం గ్రామంలో పర్యటించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పెన్షన్ల పంపిణీ చేశారు. అనంతరం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లిణి దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి తీర్చుకున్నారు. జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు ముప్పిడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి కాపవరం వచ్చిన ముప్పిడి వెంకటేశ్వరావుని సాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎరుబండి వీర వెంకట్రావు, ఎంపీటీసీ ఎరుబండి సురేష్, మాజీ ఎంపిటిసి పెండ్యాల శీను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వాలంటీర్ల ప్రమేయం లేకుండానే ప్రతి గడపకు పెంచిన పెన్షన్లు అర్హులకు పంపిణీ: కొట్టె మల్లికార్జున



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు ముందుకు వేసిందని పేర్కొనవచ్చు. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ గత మూడు నెలలుగా మంజూరు అయిన పెన్షన్లు అర్హులకు పంపిణీ చేయడంలో తలెత్తిన ఇబ్బందులను అన్నింటినీ పటాపంచలు చేస్తూ ప్రజల సంక్షేమం కోసం మాత్రమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందనీ నిరూపించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ సచివాలయం అధికార్లతో కలిసి ప్రతి ఒక్కరూ సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి ఇంటికి వెళ్లి హామీ ఇచ్చిన పెన్షన్లతో పాటు, గత మూడు నెలలకు పెంచిన నగదు తో కలిపి పంపిణీ చేశారు మొత్తం మీదుగా ఏకకాలంలో పెన్షన్లు 3000 నుండి 4000 కి మరియు దివ్యాంగులకు 6000, పూర్తి స్థాయిలో వైకల్యానికి గురైన వికలాంగులకు 15000, కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు 10000 చొప్పున పంపిణీ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయిపోయినప్పటికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారి కళ్ళల్లో నుండి వచ్చినా ఆనందం మాటల్లో చెప్పలేనిది అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తుందని ఆశాభావాన్ని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున వ్యక్తం చేశారు.

## వీరఘట్టం మేజర్ పంచాయితీలో పెన్షన్ల పంపిణి



శతఘ్ని న్యూస్: పాలకొండ, జులై 1వ తేదీ కూటమి ప్రభుత్వం నాయకత్వంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టో హామీలలో మెదటిగా పింఛన్ పంపిణి కార్యక్రమంలో వీరఘట్టం మేజర్ పంచాయితీ ముఖ్యమైన ఎండిఏ నాయకులు పి మహేష్ సారిపల్లి అచ్చుత రావు,చుక్క భార్గవ్, కర్నెనా సాయిపవన్, ఉదయాన చరణ్, నందివాడ పండు, రౌతు నవీన్, వడ్డపల్లి. సురేష్, రౌతు భవాని, రౌతు రాజేష్, కరిమెరకల శ్రీను ప్రతాప్ విష్ణువు పాల్గొని విజయవంతం చేశారు.

## ఇచ్చిన మాట ప్రకారం 7 వేల రూపాయలు పింఛన్ లబ్ధిదారులకు అందజేత...!




శతఘ్ని న్యూస్: పిఠాపురం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అలానే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో లబ్ధిదారులకు నేరుగా వాళ్ల ఇంటికే పింఛన్ పంపిణీ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్రాడ గ్రామంలో సంబంధించి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు గత మూడు నెలల వెయ్యి రూపాయలు చొప్పున కలుపుకుని 3000 రూపాయల కలిపి మొత్తంగా 7000 రూపాయలను పిఠాపురం మండలం చిత్రాడ గ్రామ పంచాయతీలో సామాజిక పింఛన్లను లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి అందజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు నాయకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్రాడ గ్రామ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు కలిసి ఆయా పింఛనుదారులకు పింఛన్ 7,000 రూపాయలను పంపిణీ చేశారు.

## సచివాలయ సిబ్బందితో కలిసి పింఛను అందచేసిన కూరాకుల రూపేష్



శతఘ్ని న్యూస్: సత్యవేడు, జనసేన, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నిర్ణయానుసారం సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ నాయకత్వంలో సత్యవేడు మండల రాజగోపాలపురం పంచాయతీలో సోమవారం పంచాయతీ సిబ్బందితో కలిసి మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను 1000 చెప్పున జులై నెలకు 4000 రూపాయలు మొత్తం 7000 రూపాయలు అవ్వ తాతలకు పింఛను ఇంటి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం


మంగళవారం, 02 జూలై 2024

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుని కలిసిన జనసెన నాయకులు



శతఘ్ని న్యూస్: మంగళగి,రి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుని రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు సోమవారం కలవడం జరిగింది. నాగబాబుని కలిసి ఉమ్మడి విజయనగరం జిల్లా రాజకీయ స్థితిగతులు మరియు ప్రభుత్వ కార్యక్రమాలలో ఎండిఏ కూటమి పార్టీల భాగస్వామ్యం వంటి అంశాలు మీద పార్టీ అధిష్టానం యొక్క సలహాలు సూచనలు తెలుసుకోవడం జరిగింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు మాట్లాడుతూ, ప్రజలతో మమేకమయ్యే దాదాపు ప్రతీ కార్యక్రమంలో మన జనసేన పార్టీ నాయకులు తప్పనిసరిగా పాల్గోవాలని, ఎండిఏ కూటమి ఎమ్మెల్యేలు మరియు మన మిత్రపక్షాల నాయకులతో సమన్వయంతో కలిసి పని చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. త్వరలోనే మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో, జిల్లాల వారిగా సమీక్షలు నిర్వహించి క్షేత్ర స్థాయిలో పటిష్టమైన పార్టీ నిర్మాణం చేయనున్నామని, ఇతర పార్టీల నుంచి పార్టీలోకి నాయకుల చేరిక విషయంలో కూడా త్వరలో నియమావళి వెళ్లడిస్తామని నాగబాబు తెలియజేసారు. ఈ సమావేశంలో ఉమ్మడి విజయనగరం జిల్లా నుంచి బాబు పాలూరుతో పాటుగా కురుపాం సమన్వయబాద్యులు కద్రక మల్లేశ్వరరావు మరియు నేరెడుబిల్లి వంశీ, ఇతర జిల్లాల నుంచి నాయకులు పాల్గొన్నారు.

## 1 3వ వార్డ్ సచివాలయంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 4000 కు పెరిగిన పెన్షన్ ఏప్రిల్ నుండి బకాయిలతో పాటుగా లబ్ధిదారులకు మొత్తంగా 7000 రూపాయలు పెన్షన్ అందించిన గుంతకల్ మున్సిపాలిటీ 13వ వార్డ్ సచివాలయంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసిన సచివాలయం సిబ్బంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి కేసి అనురాధ, ఆమ్లెట్ మస్తాన్, వీరాంజనేయులు, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ ఎస్ కృష్ణ, రాయల్ నరేంద్ర, రాయల్ అఖిల్, శ్రీమతి నవనీత, గిడ్డయ్య, శ్రీగిడ్డయ్య, గోవిందరాజులు, ఎర్రి స్వామి, బద్రి, మొదలగు వార్డు ప్రజలు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఆఫీసులకు అందజేసిన గునుకుల కిషోర్





శతఘ్ని న్యూస్: నెల్లూరు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి అయిన కొణిదల పవన్ కళ్యాణ్ కు కూడా సమ గౌరవం కల్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాలలో పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాన్ని కూడా ఉంచవలసిందిగా తెలిపిన విషయాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విషయాన్ని గుర్తు చేస్తూ పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ కి సంబంధించిన కొన్ని ఆఫీసులకు చిత్రపటాన్ని అందజేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఫోటోకు సంబంధించిన కొలతల జీవో రాలేదు కాబట్టి ఇంకా పెట్టలేదని వారు తెలిపి చిత్రపటానికి అయిన ఖర్చును చెల్లించారు.

## కడప మున్సిపల్ కమిషనరుకు జనసేన వినతి



శతఘ్ని న్యూస్: కడప జిల్లా, జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో-ఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంఛార్జి సుంకర శ్రీనివాస్ సోమవారం కడప మున్సిపల్ కమిషనర్ సాయి సూర్య చంద్ ప్రవీణ్ ను కలిసి కడప నగరంలో పారిశుధ్యం తాగునీరు డ్రైనేజీ కలువలు పౌర సౌకర్యాలు అందేలా చూడాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కమిటీ ఉపాధ్యక్షుడు భారత కుమార్, జనసేన నాయకులు మలేశివ, వ్యక్తిగత కార్యదర్శి ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన జనసేన చేనేత కార్యదర్శి రాటాల రామయ్య



శతఘ్ని న్యూస్: రాజంపేట, సిద్దవటం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పింఛన్లు పెంచడం హర్షణీయమని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య అన్నారు. సోమవారం ఉదయం సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమంలో భాగంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనసేన రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య హాజరై లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు.అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సర్పంచ్ మేరువ బాలాజీ, ఉపసర్పంచ్ పుత్తా మల్లికార్జున, పెద్దకోట్ల వెంకటసుబ్బయ్య, బోడగల దేవరాజు, పెద్దకోట్ల శివాజీ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పొదలాడ గ్రామంలో విజయవంతంగా పెన్షన్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: రాజోలు, పొదలాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కడలి సత్యనారాయణ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీని గ్రామ టిడిపి జనసేన బిజెపి శ్రేణులు మరియు పంచాయతీ స్టాఫ్ ఉదయం నాలుగు గంటల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి భారీ బాణసంచా కాల్చి పింఛన్లు పండగను ఘనంగా మొదలుపెట్టారు. ఉదయం ఎనిమిది గంటలకల్లా గ్రామంలో 90% పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వచ్చిన రాజోలు ఎంపీపీ కేతా శ్రీను, ఎంపీటీసీ శిరిగినీడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ మోకా హేమలతరంగారావు, టిడిపి గ్రామ శాఖ పోతురాజు రాధాకృష్ణ, మానుకొండ ప్రసాద్, వెంకటనారాయణ, జనసేన గ్రామ శాఖ పంచదార చినబాబు, త్రిమూర్తులు, మేడిచర్ల సతీష్, వార్డ్ మెంబర్లు పాటీ సత్యనారాయణ, కాండ్రేగుల భారతి నాగరాజు, వరలక్ష్మి దిద్దే, చెల్లుబోయిన రామకృష్ణ మూర్తి, కాండ్రేగుల స్వామి,కాండ్రేగుల కృష్ణ, వాసంశెట్టి రామకృష్ణ, గెద్దాడ సామ్యూల్ నామవరపు నరసింహులు, మొల్లేటి సత్యనారాయణ మూర్తి, కాండ్రేగుల పూర్ణ మరియు భారీగా కార్యకర్తలు, పంచాయతీ స్టాఫ్ పాల్గొని పింఛన్లను లబ్ధిదారులకు అందజేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కడప జనసేన ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: కడప, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 5, 7, 46, 48 వ డివిజన్ నగర కమిటీ అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర, నగర కమిటీ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో మొదటి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కో-ఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంఛార్జ సుంకర శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్ర్యమంలో లో నగర కమిటీ అధ్యక్షుడు బొరెడ్డి నాగేంద్ర, జనసేన నాయకులు మాలే శివ, వ్యక్తిగత కార్యదర్శి ఫ్రాన్సిస్, అలీ, సాయి, వెంకటేష్, జనసేన-టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024





## పింఛన్ల పంపిణీ ప్రభుత్వ బాధ్యత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పేదలకు పింఛన్లు అందించడం ప్రభుత్వ బాధ్యతని, వారి పన్నుల రూపంలో చెల్లించిన సొమ్ములు వారికి అందించడం జరుగుతుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని పింఛన్ల పంపిణీలో ఆయన మాట్లాడారు పేదలకు పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిన రూపకర్త ఎన్టీ రామారావు అని ఆయన స్మరణలోనే ఈ పెన్షన్ల పంపిణీ జరుగుతుందన్నారు. కూటమి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురంధరేశ్వరిల చిత్తశుద్ధితోనే ఈరోజు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు మరియు ఒంటరి మహిళలకు పెంచిన పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో వార్డుల్లో కూటమి నాయకులు తమ వంతు బాధ్యతగా పింఛన్లు పంపిణీ చేయడంతో పాటు మీకు అండగా మేము ఉంటామని నా భరోసాని కూడా వారికి అందించాలన్నారు. రాబోయే రోజుల్లో కూటమిచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా తమకు ప్రాధాన్యమన్నారు. నియోజకవర్గంలో పార్టీలు వర్గాలతో సంబంధం లేకుండా కూటమి నాయకులంతా ఐకమత్యంతో ప్రజలకు తోడుగా ఉండడంలో పోటీపడాలన్నారు. తాను అవడానికి జనసేన ఎమ్మెల్యేని అయినా టిడిపి జనసేన బిజెపి నాయకులకు అంతా తాను ప్రాధాన్యత ఇస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని పేదలకు రూపాయి ఇచ్చి పది రూపాయల ప్రచారం చేసుకునే వారన్నారు. సలహాదారుల పేరుతో ప్రజల కోట్లాది రూపాయలు తనకు భజన చేసే వారికి కట్టబెట్టారని విమర్శించారు. ఎన్నో ఏళ్ల నాటి ఆంధ్రుల కల పోలవరాన్ని నిర్వీర్యం చేసి జగన్ రైతులకు తీరని అన్యాయం చేశారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా అమరావతిపై కక్ష సాధింపుతో ఐదేళ్ల అరాచక పాలన చేశారన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తాడేపల్లిగూడెంలో తీర్చిదిద్దడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్టీఆర్ ప్రజలకు అందించిన పింఛన్ కానుక ఆనందాన్ని గతం చంద్రబాబు పాలనలో రూ 2000 పింఛన్ చేసి రెట్టింపు చేశారని ప్రస్తుతం ఆ పింఛన్ ను వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, పూర్తి శాతం వికలాంగత్వం ఉన్నవారికి రూపాయలు 10,000 పెంచిన ఘనత కూటమి నాయకులు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లకు దక్కుతుందన్నారు. నియోజవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేసేందుకే నా మిత్రుడు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, నేను కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## నాకు కమిషన్లు కాదు ప్రజల శ్రేయస్సు ముఖ్యం: ఎమ్మెల్యే బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, మాకు కావాల్సింది కమిషన్లు కాదని ప్రజల శ్రేయస్సు ముఖ్యమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం పడమర విప్పరులో రూపాయలు ఏడు కోట్లతో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ప్రజలు రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ నిధుల నుంచి మేము 30 లక్షలు ఇప్పిస్తామని చెప్పే తామే సిసి రోడ్డు నిర్మించుకుంటామని అప్పటి వైసిపి నాయకులు తమను అడ్డుకున్నారన్నారు. కానీ నేటికీ ఆ రోడ్డు లేకపోవడం వారి చిత్తశుద్ధికి దోహదపడుతుందన్నారు. మాకు రాజకీయాలు ముఖ్యం కాదని ప్రజలకు అవసరమైన రోడ్డు నిర్మించాలని తలంపుతో గత ప్రభుత్వం విడుదల చేసిన ఏడు కోట్లను వెనక్కి వెళ్లనీయకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఆ నిధులు మురిగిపోకుండా ఆపి ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి పార్టీలతో సంబంధం లేకుండా సహకరించాలన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం నిర్మించిన రోడ్డును పాడుచేయకుండా వారి భాగస్వామ్యంతో తూరలు వేసుకుని రోడ్డు పాడుకాకుండా జాగ్రత్త పాటించాలన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన కనక సుందరరావు గ్రామానికి ఈ పరిస్థితి రావడం దారుణమని గ్రామ అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి యువత, మహిళలు బయటకు వచ్చి రోడ్డు పొడవునా హారతులు సాలువలు పూలదండలతో బొలిశెట్టికి స్వాగతం పలికారు. అనంతరం బాబి ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి వారికి నూట పదహారు కొబ్బరికాయలు, పూలదండలతో మొక్కు తీర్చుకున్నారు. అదే గ్రామంలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విప్పరు గ్రామంలోని పలువురికి వారి వద్దకు వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



## నెలవంక పంచాయితీ పరిధిలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, కవిటి మండలం, నెలవంక పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు కుటమి ప్రభుత్వం కార్యకర్తలు నాయకులు లోట్ల బాలరాజు, దుక్కా మన్మధారావు, దుర్గాసి శ్రీనివాస్ రెడ్డి, దొండపాటి శ్రీను, మేఘనాదు బిసాయ్. మరియు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## బల్లిపుట్టుగ పంచాయితీ పరిధిలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, కవిటి మండలం, బల్లిపుట్టుగ పంచాయితీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు బార్ల చిన్నబాబు, పాండు దల్లై, భాగీరథి బిసాయి, అశోక్ బిసాయి, బార్ల ప్రదీప్, గోపీ బిసాయి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతిలో సూపర్ సిక్స్ లో భాగంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ ప్రారంభించడం జరిగింది. 42వవార్డు ప్రశాంతి నగర్ (సూరయ్యకట్ట) వికలాంగురాలికి పింఛన్ అందించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరణి శివకుమార్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఇన్చార్జ్ నరసింహయాదవ్, జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు హరిశంకర్, జనసేనపార్టీ నగర ప్రధానకార్యదర్శి భనపల్లి మునస్వామి మరియు 42డివిజన్ అధ్యక్షులు టిడిపి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, 42వ వార్డు అధ్యక్షులు రూపేష్, జనసేనపార్టీ మురళి జయశంకర్, రవి, గోపి టీడీపీ, బిజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 02 జూలై 2024





## కంబరవలస గ్రామంలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, కంబరవలస గ్రామంలో కూటమి నాయకులు మరియు అధికారుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైనటువంటి ప్రతి నెల ఇచ్చేటటువంటి పించన్ ను గతంలో 3000 ఉండగా దానిని ఒక్కసారిగా 4000 రూపాయలు చేయడంతో పాటు మార్చి, మే, జూన్ నెలలకి సంబంధించి నెలకి 1000 రూపాయలు చొప్పున మూడు నెలలకి 3000 కలిపి మొత్తం 7000 అందజేస్తామని చెప్పి సోమవారం ఆ హామిని రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు పించన్లను అందజేసే కార్యక్రమంలో సంబంధిత అధికారులుతో పాటు కంబరవలస తెలుగు దేశం పార్టీ నాయకులు మరడాన వంశవర్ధనరావు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బిపి నాయుడు, జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, జనసేన పార్టీ క్రియశీలక సభ్యత్వ వాలంటీర్ & నియోజకవర్గ నాయకులు మత్స పుండరీకం, మండలం జనసేన పార్టీ నాయకులు రౌతు గొవిందరావు, కంబరవలస జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు దండేల చందు, దండేల వంశీ, దండేల సతీష్ కుమార్, గోడబ మహేష్, దత్తి గోపాల కృష్ణ, మాచర్ల చందు, ముంజు సాయి, సాధు విశ్వేశ్వరరావు, కర్ణేన సాయి పవన్, నందివాడ పండు, ఉదయాన చరణ్, సరిపల్లి అచ్చుతరావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల పంచాయతీ పరిధిలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, అడ్డతీగల పంచాయతీ పరిధిలో చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 వేల రూపాయలు మూడు నెలలు 3000 రూపాయలు కలిపి 7000 రూపాయలు ఒక్కసారే పింఛన్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని హామీ ఇచ్చుకుని నిలబెట్టారని పేదలకు ఎంతో మేలు జరుగుతుందని మంచి పథకాలు పేదలకు అందించాలని ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. మొదటగా సచివాలయం 1, డొక్కాపాలెం గ్రామం, సినిమా హాల్ కాలనీ, సీతారామరాజు కాలనీ, అని గేరు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ, ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, భాస్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రజల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఇంత మొత్తంలో డబ్బులు తీసుకోవడం ఇదే మొదటిసారి మాకు పండగ వాతావరణంలా ఉంది అని ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అడ్డతీగల సీనియర్ నాయకులు యాడ్ల శీను, వీరలక్ష్మి, సత్య, నెంబర్ అప్పారావు, గోపి, సూరిబాబు, జనసేన పార్టీ అడ్డతీగల మండల నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి బాబి, కట్ట ప్రసాద్, కృష్ణారెడ్డి, అంజి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వై.రామవరం పెన్షన్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ వై.రామవరం మండలం సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కారణంగా పెన్షన్ నిలిపివేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీలో పెంక్షన్ పెంపు హామీని 3000 గా ఉన్న పెంక్షన్ 4000 రూ చేస్తూ ఈరోజు గడప గడపకు సచివాలయ సిబ్బంది ద్వారా అందించే కార్యక్రమంలో మా గ్రామ పంచాయతీ వై రామవరంలో వృద్ధులకు, వికలాంగులకు పెంక్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో జనసేన నాయకులు పాల్గొన్నారు.



## పెన్షన్ పెంపుపై అవ్వ,తాతలు ఆనందం వ్యక్తం





శతఘ్ని న్యూస్: శింగణమల, నార్పల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో జనసేన-తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సచ్చివాలయ సిబ్బందితో పాటు జరుపుకున్నారు. జనసేన పార్టీ మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్లుగానే మూడు వేల పెన్షన్ ని ఒకేసారి నాలుగు వేలు చేసి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు మాట నిలబెట్టుకున్నారని, కార్యకర్తలుగా ఎంతో సంతోషపడుతున్నమన్నారు. వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు మూడు వేల రూపాయల నుండి ఒకేసారి ఆరువేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పింఛన్ల పెంపు వల్ల ప్రభుత్వంపై నెలకు రూ.819 కోట్ల అదనపు ఖర్చు భారం పడుతోందన్నారు. గత ప్రభుత్వం విడతలవారీగా పెంపు అంటూ చేసిన మోసం వలన దాదాపు ఒక్కక్క పింఛన్ దారుడికి ముప్పై వేల రూపాయలకు పైగా నష్టం జరిగింటుందని అంచనా వేసమన్నారు. తరువాత తేలుగుదేశం, జనసేన నాయకులు కలసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఎన్టీ రామారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, శింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పొన్నతోట రామయ్య, షైక్ రహంతుల్లా, గూగూడు బాబు, గిరీష్ కుమార్, ప్రదీప్, అశోక్, దాడితోట శివయ్య, వినోదం లోకేష్, విజయ్ మరియు తెలుగుదేశం పార్టీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్




శతఘ్ని న్యూస్: పార్వతీపురం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విజయం కూటమి విజయం మరియు ప్రజాస్వామ్య విజయం నేపథ్యంలో నాడు ఎన్నికల్లో 3000 రూ నుండి 4000 రూ పెంచి సామాజిక ఫించన్లు పంపిణీ చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పోత్తులో ఉన్న భారతీయ జనతా పార్టీ, సామాజిక ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో 4 వ వార్డులో పార్వతీపురం పట్టణం జనసేన పార్టీ సినియర్ నాయకులు గోర్లి చంటీ, టిడిపి నాయకులు మజ్జి వెంకటేష్, బిజెపి కార్యకర్త బి వినోద్ కుమార్, కోరాడ చిన్న, మహాదేవ చిన్న, సుంకర రమేష్, డి.రాజ, రౌతు చిన్న, సంచన వాసు, రెడ్డి చిన్న, పాలవలస రామ, నాగరాజు, శివా, తరుణ్, పవన్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడు మండల తెలుగుదేశం-జనసేన ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ



శతఘ్ని న్యూస్: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి పిలుపు మేరకు టీడీపీ-జనసేన కూటమి నాయకులు మండల ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందితో కలిసి 6 గంటలకు ఇంటి ఇంటికి వెళ్లి పించన్ల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ యువ నాయకులు ముప్పాళ్ళ వెంకట చౌదరి, కన్నెమరకల ప్రసాద్, వెంకటయ్య నరేష్, జనసేన నాయకులు, చిన్నా జనసేన, బాషా పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024









## ఘనంగా డా.గంగులయ్య జన్మదినవేడుకలు

శతఘ్ని న్యూస్: పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ డా.గంగులయ్యకి జనసైనికులు జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలియజేసారు. జనసేన పార్టీ కార్యాలయంలో డా.గంగులయ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పాడేరు నియోజకవర్గం పరిధిలో పలు మండలాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు ముందుగా భవన నిర్మాణ కార్మికులు, జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి కార్మికులనుద్దేశించి గంగులయ్య పలు విషయాలపై మాట్లాడారు. కార్మికులకు, రైతులకు వెన్నంటే ఉంటామని, ఏ సమస్యవచ్చినా మనమంతా ఐక్యతగా ఉంటూ పరిష్కరించుకోవాలని మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అందరికీ హితమైన ఆలోచన చేస్తారని అతని అడుగు జాడల్లో నడిచే మేము మా జనసైనికులు ఎప్పటికీ ప్రజల పక్షానే ఉంటారన్నారు. ఈ జన్మదిన వేడుకలలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం

★ ఆనందంవ్యక్తంచేస్తున్నఅవ్వాతాతలు,వితంతువులు,ఒంటరిమహిళలు,వికలాంగులు.

★ ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ అనేది కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం.





శతఘ్ని న్యూస్: నర్సాపురం, ఉదయం 6 గంటల నుండే అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టిన నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల సొమ్ము పెంచడంతోపాటు ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని స్పష్టంగా చెప్పారని ఇచ్చిన హామీ మేరకు ఇంటి వద్దకు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అనే నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటల నుండే నర్సాపురం మండలం గొంది, పెదమైనవనిలంక పసలదీవి,కొప్పర్రు గ్రామాల్లో, నరసాపురం పట్టణం 1, 8, 25 వ వార్డులో మరియు మొగల్తూరు మండలం రామన్నపాలెం, పాతపాడు శేరేపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్, అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. స్వయంగా ఉమ్మడి కూటమి పార్టీల నేతలు తరలివచ్చి పెంచిన 7 వేల రూపాయలు పంపిణీ చేయడంతో పింఛనర్లు, లబ్దిదారులు, అవ్వా తాతలు, వితంతువులు, వికలాంగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా 25వ వార్డులో ప్రెస్ మీట్ లో బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పింఛన్ల మొత్తాన్ని 3000 నుంచి 4000 కు పెంచుతానని చెప్పినట్లుగానే చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ హామీని నెరవేర్చేందుకు పూనుకున్నారని వారు వెల్లడించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అవ్వ తాతల కళ్ళల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. పింఛను మొత్తాన్ని కూటమీ ప్రభుత్వం వయోవృద్ధులకు 4 వేలకు, దివ్యాంగులకు 3000 చొప్పున పింఛన్ మొత్తాన్ని ఆరువేలకు పెంచడం వల్ల వారి జీవితాలకు ఆసరా లభించినట్లు అవుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో వైసీపీ అనుకూల అధికారులు కొన్ని చోట్లలో ఏవేవో కుంటి సాకులు చెప్పి పింఛన్లు తొలగించారని, వృద్ధులకు నరకాన్ని చూపారని బొమ్మిడి నాయకర్ గుర్తు చేశారు. ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని నాడు టిడిపి జనసేన ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటివద్ద పింఛన్లు పంపిణీ చేయడానికి అన్ని రకాల అవకాశాలున్న అధికార యంత్రాంగం రెండు నెలలుగా అలా చేయలేదని విమర్శించారు. ఏప్రిల్ నెలలో మండుటెండలో వృద్ధులు దివ్యాంగులు వితంతువులను సచివాలయం వద్దకు రప్పించారన్నారు. ఇందుకు టిడిపి-జనసేన కారణమనే భావన ప్రజల్లో కల్పించడానికి తద్వారా వైయస్సార్సీపీకి రాజకీయ ప్రయోజనం కలిగించాలనే కుట్రలు చేశారని వెల్లడించారు. సచివాలయ ఉద్యోగుల ద్వారానే ప్రస్తుత ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు. పింఛన్ల అందుకున్న అవ్వా తాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు ఆనందం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో అకన చంద్రశేఖర్, వలవల నాని, బందెల రవీంద్ర, నిప్పులేటి తారక రామారావు, గంట కృష్ణ, వాతాడి కనకరాజు, జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, వాతాడి ఉమా, తోట శ్రీధర్, బెల్లంకొండ నాయుడు, బళ్ళ హనుమంతు, గణేష్నా శ్రీరామ్, కోపల్లి శ్రీను, గ్రంధి నాని, పులపర్తి రాంబాబు, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, శంకరపు వెంకటేశ్వరరావు, తిరుమణి అర్జున్ రావు, తిరుమణి కృష్ణరాజు, చింతా బోస్, నాగేశ్వరరావు, మైలా కుమారస్వామి మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్ లో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో పాటు రహమత్ నగర్, గుల్జార్ పేట్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి.

## హైస్కూల్ విద్యార్థులకు బుక్స్ కిట్స్ పంపిణీ



శతఘ్ని న్యూస్: కొవ్వూరు మండలం, ఐ.పంగిడి గ్రామంలో అధికారికంగా జనసేన నాయకులు పికే రంగారావు, కొప్పాక విజయ్ కుమార్, వాసిరెడ్డి వేంకటేష్, పెరుగు శివ, మడిచర్ల నాగరాజు, పూటి జగదీష్ మొదలైన జనసైనికులు పంచాయతీ కార్యదర్శితో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి మా హైస్కూల్ విద్యార్థులుకు బుక్స్ కిట్స్ ఇవ్వడం జరిగింది. అలాగే క్రమశిక్షణతో ఉండి మంచి విద్యతో ఉన్నత స్థాయికి వెళ్ళి గ్రామానికి, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పటం జరిగింది.

## కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల పండుగ



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎన్నికలలో చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయలు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్ను 4వేల రూపాయలకు పెంచి అలాగే ఏప్రిల్ మే జూన్ మూడు నెలల డబ్బులు ఒక్క నెలకు ₹1000 చొప్పున అదనంగా 3000 రూపాయలు చెప్పిన మాట ప్రకారం 4000 +3000 = 7000. దివ్యాంగులకు 6000 రూపాయలు. శాశ్వత వికలాంగులకు 15000 రూపాయలు ఇంటింటికి తిరిగి సచివాలయం ఉద్యోగుల ద్వారా అర్హులైన అందరికీ ఆనందం కలిగించేలా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో శింగణమల నియోజకవర్గంలోని మండలాల్లో జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధి పొందిన ప్రజానీకం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లకు ఎంతో ఆనందోత్సాహాలతో కృతజ్ఞతలు తెలపడం జరిగింది. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మరియు సిద్దరాంపురం గ్రామం నందు సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్ మరియు నాయకులు సాకే మునీంద్ర, కమల్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024







## కలసి పనిచేద్దాం...ప్రగతి సాగిద్దాం: ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





శతఘ్ని న్యూస్: రాజనగరం, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు పారదర్శకంగా అందించేందుకు అధికారులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం రాజనగరం మండల పరిషత్ సమావేశం జడ్పిటిసి వాసంశెట్టి పెద్ద వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆయా పంచాయతీల సర్పంచులు, ఏడు శాఖల అధికారులతో సమీక్షించారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేద్దామన్నారు. పంచాయతీల్లో సమస్యలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రజలందరికీ పారదర్శకమైన సేవలందించడం ప్రతి ఒక్కరికి బాధ్యత అన్నారు. అభివృద్ధిలో రాజనగరం మండలాన్ని పరుగులు పెట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మండారపు సీతారత్నం, జడ్పీటీసీ వాసంశెట్టి పెద వెంకన్న, వైస్ ఎంపీపీ – 1 కొల్లి సత్య, వైస్ ఎంపీపీ – 2 కోడి వీరరాఘవ, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కోలపాటి వెంకన్న, మండల ప్రత్యేక అధికారి బాలస్వామి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మండారపు వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న "బొడ్డు & బత్తుల"

శతఘ్ని న్యూస్: రాజానగరం, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అలానే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, కొణిదెల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో లబ్ధిదారులకు నేరుగా వాళ్ల ఇంటికే పింఛన్ పంపిణీ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజవర్గం సంబంధించి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు గత మూడు నెలల వెయ్యి రూపాయలు చొప్పున కలుపుకుని 3000 రూపాయల కలిపి మొత్తంగా 7000 రూపాయలను రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సీతానగరం మండలం సీతానగరం గ్రామంలో ఇరువురు కలిసి నేరుగా సామాజిక పింఛన్లను గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా లబ్ధిదారులకు పింఛన్ 7,000 రూపాయలను పంపిణీ చేశారు. స్వయంగా ఇరువురు నేతలు తరలివచ్చి పెంచిన 7వేల రూపాయలు పంపిణీ చేయడంతో పింఛన్ లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.





## కాటవరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసిన బత్తుల & బొడ్డు



శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలంలో రైతుల పంట పొలాలకు నీటిని అందించేందుకు కాటవరం ఎత్తిపోతల పథకం ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసి ఖరీఫ్ సీజన్ ను ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి. ఈ కార్యక్రమంలో ఎండిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అలానే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో లబ్ధిదారులకు నేరుగా వాళ్ల ఇంటికే పింఛన్ పంపిణీ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజవర్గం సంబంధించి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు మొత్తంగా 15000 రూపాయలను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళ కో–ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామంలో పింఛన్లను ఇంటింటికీ వెళ్లి అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా లబ్ధిదారులకు పింఛన్ 15,000 రూపాయలను పంపిణీ చేశారు.



SRI TV


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024




## విశాఖ దక్షిణంలో అట్టహాసంగా పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణంలో సోమవారం ఉదయం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో పించన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పెన్షన్లను అందజేశారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ పించన్ల పంపిణీతో దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలన్నీ ఒకేసారి తెలిసి వచ్చినట్లు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తున్నట్లు చెప్పడమే కాకుండా చేసి చూపించిన ప్రభుత్వమని కొనియాడారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. ఇంకా రాష్ట్రంలో చాలా అభివృద్ధి జరిగి తీరుతుందని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి కలియక ఒక కొత్త నాందికి శ్రీకారం చేపట్టాయని వెల్లడించారు. మనిషికి రూ7000 చొప్పున నేడు పెన్షన్ల పంపిణీ జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం శాలివాహన, ఎన్ఎస్ వి ప్రసాద్, అర్జున్, డి.దుర్గా, రాజశేఖర్, బద్రీనాథ్, రాజు, డి.సత్యనారాయణ, ఎన్. ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురంలో ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, వి.ఆర్.పురంలో ఎన్డిఏ కూటమి ఆధ్వర్యంలో సచివాలయం ఎదురుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన గొప్ప నాయకులనీ వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఈరోజు పండగ వాతావరణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, జనసేన పార్టీ మండల కార్యదర్శి బాగుల అంజనరావు, కొత్తూరి శేషు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి బొర్రా నరేష్, బొర్రా నరసింహారావు, వి.ఆర్.పురం పంచాయతీ సెక్రెటరీ స్వరూప్ రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టులో పెన్షన్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: పూతలపట్టు, ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఏప్రిల్ నుంచి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచుతూ మొత్తం 7000 రూపాయలను పెన్షన్ దారులకు, 6000 రూపాయలను దివ్యాంగులకు అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ, వారిరువురి మీద నమ్మకంతో ఓటేశామని, మొదట మాట నిలబెట్టుకున్నారని, చాలా సంతోషంగా ఉన్నామని అదేవిధంగా రాబోవు కాలంలో రైతులకు విద్యార్థులకు నిరుద్యోగులకు అండగా ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతారని విశ్వసిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజల అభీష్టం మేరకు పరిపాలన ఉంటుందని, గత ప్రభుత్వంలో చేసిన అవకతవకలు సరిచేస్తూ, ప్రభుత్వ పాలన గాడిలో పెడుతూ ప్రజల ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని జిల్లా ప్రధాన కార్యదర్శి నరిగన్న గారి తులసి ప్రసాద్ తెలియజేశారు.



## నేషనల్ డాక్టర్స్ డే





శతఘ్ని న్యూస్: రాజోలు, నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా జనసేన నాయకులు విజయ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో వారి హాస్పిటల్ విజయ హాస్పిటల్ నందు ఉచిత షుగర్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత షుగర్ క్యాంపునకు ముఖ్యఅతిథిగా రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొని క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గం జనసేన–టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.



## మృతదేహాల తరలింపుకు అంబులెన్స్ ఏర్పాటు చేయండి



★ జిల్లా ఆసుపత్రికి వచ్చే గిరిజనుల ఇబ్బందులు పట్టించుకోండి

★ ఐటిడిఏ పిఓని కోరిన జాతీయ మానవ హక్కుల కమిటీ ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పార్వతిపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ను కలిసి జిల్లా ఆసుపత్రిలో మృతదేహాలు తరలింపుకు అంబులెన్స్ ల ఆవశ్యకతపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి జిల్లాలో ఉన్న 15 మండలాలకు చెందిన గిరిజనులతో పాటు సమీప ఒడిశాకి చెందిన మరి కొన్ని గ్రామాల నుండి అధికంగా వైద్య సేవలు కోసం వస్తున్నారన్నారు. వారిలో మృతి చెందిన వారి మృతదేహాలను వారి వారి స్వగ్రామాలకు తరలించేందుకు గిరిజనుల వద్ద డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్ని సమయాల్లో ఆటోల్లో, తీసుకువెళ్లడం, మోటార్ సైకిల్ పై తీసుకువెళ్లడం, జీపుల్లో తీసుకెళ్లడం ఇటువంటి సందర్భాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రైవేటు అంబులెన్స్లకు డబ్బులు చెల్లించలేక మృతదేహాలను తీసుకువెళ్లలేక పలువురు ఇక్కడే దహన సంస్కరణ చేసే సందర్భాలు కూడా లేకపోలేదన్నారు. తక్షణమే దీనిపై తగు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల, ఇతర కులాల పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఆస్పత్రిలో మృతి చెందిన వారి మృతదేహాలు వారి వారి స్వస్థలానికి తీసుకువెళ్లాలంటే జిల్లా ఆస్పత్రిలో ఓ అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న రోగాల సీజన్లో అంబులెన్స్ అత్యవసరమని, తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అధిక సంఖ్యలో నిరుపేదలైన గిరిజనులే జిల్లా ఆసుపత్రికి రావడం జరుగుతుందన్నారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే జిల్లా ఆస్పత్రిలో గిరిజనుల సహాయార్థం ప్రత్యేక మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన పిఓ తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024




## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఇంఛార్జి వినుత కోటా



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెన్షన్ 4,000 కి పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. హామీ నిలబెట్టుకుని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పెన్షన్ 4,000 తో సహా ఏప్రిల్ నుండి ఇవ్వాల్సిన పెంచిన మొత్తంతో కలిపి 7,000 రూపాయలు అందించడంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో సచివాలయ సిబ్బంది, జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులతో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ దారులకు 7,000 రూపాయలు అందించారు. శ్రీకాళహస్తి పట్టణం లోని 9 వ వార్డు నందు, శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాలెం, ఏర్పేడు మండలం మేర్లపాక, మేర్లపాక హరిజనవాడ, మన్నసముద్రం, తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు హరిజనవాడ గ్రామాల్లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే మొదటి నెలలోనే ఒకేసారి 1,000 పెంచి 7,000 రూపాయలు అందిస్తున్నామని, గత ప్రభుత్వం విడతల వారీ అని మోసం చేసిందని, వెయ్యి రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు తీసుకుని ప్రజలను మోసం చేశారని తెలిపారు.

## కళ్యాణదుర్గం టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, టిడిపి–జనసేన–బిజెపి కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పెన్షన్ల పెంపు పంపిణీ కార్యక్రమం సందర్భంగా సోమవారం కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం మండలంలో "గోళ్ళ" గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా పెన్షన్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో పాటు జనసేన పార్టీ నుండి ఇంచార్జ్ బాల్యం రాజేష్, జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గంగరాజు, నియోజకవర్గ మీడియా ఇంచార్జ్ రాయుడు, నియోజకవర్గ వీరమహిళలు కల్పన, మమత, జ్యోత్స్న, కళ్యాణదుర్గం మండల ఉపాధ్యక్షులు పులికల్లు శ్రీనివాస్, కళ్యాణదుర్గం మండల ప్రధాన కార్యదర్శులు కార్తీక్, నవీన్, భాను జనసేన పార్టీ తరపున పాల్గొన్నారు.




## పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనుశ్రీ





శతఘ్ని న్యూస్: రాజమండ్రి సిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అలానే రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో లబ్ధిదారులకు నేరుగా వాళ్ళ ఇంటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తో కలిసి జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ మరియు సిటీ అధ్యక్షులు వై.శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు 7000 రూపాయలు పెన్షన్ మరియు దివ్యాంగులకు 6000 వేల రూపాయలు పింఛన్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అధికారుల(రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్) తో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

## వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: భీమవరం, కూటమి నాయకత్వ పిలిపు మేరకు వేకువజాము నుండి 3 పార్టీల నాయకులు, కార్యకర్తలు కష్టపడి వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాల్లో పెన్షన్లను అందజేసారు.

## నెల్లిమర్లలో పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు, శ్రీమతి లోకం మాధవి ఆదేశాల మేరకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటింటికి వెళ్లి పెన్షన్ల అందజేస్తున్న స్థానిక సర్పంచ్ చిల్ల సురేష్, కొండపు ఈశ్వరరావు, మాజీ ఎంపిటీసి దాసరి అప్పలస్వామి మరియు జనసేన నాయకులు చిల్ల దాలయ్య రెడ్డి మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపవరం గ్రామంలో పెన్షన్ పంపిణీ

శతఘ్ని న్యూస్: అమలాపురం, ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామంలో పెన్షన్ పండగలో ఎమ్మెల్యే ఆనందరావుతో ఆకుల రమణ, పెమ్మిరెడ్డి సురేష్, బెండ సతీష్, జనసేన నాయకులు లింగోలు పండు, రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి నాగమనస, నల్లా వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం శాసనసభ్యులు ఆనందరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమం పథకాలకు జనసేన కార్యకర్తలు ఇదే విధంగా పాల్గొనాలని జనసేన కార్యకర్తలను కోరారు.



## చల్లపల్లి గ్రామంలో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: అ మ లా పు ర ం , ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి(జగ్గరాజుపేట) గ్రామంలో ఎమ్మెల్యే అ యి తా బ త్తు ల ఆనందరావు అధ్యక్షతన పెన్షన్ల పండుగ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న గ్రామ జనసేన టిడిపి నాయకులు సర్పంచ్ ఇసుక పట్ల జయమణి రఘుబాబు, నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, దంగేటి బాబులు, సుంకర చిన్నబ్బాయి, నిమ్మకాయల లక్ష్మణ పేరయ్య నాయుడు, పోలిశెట్టి శివాజీ, యరగత్త వెంకటేశ్వరరావు, దంగేటి రవీంద్రనాథ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024




## ఏలూరులో ఘనంగా ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ





శతఘ్ని న్యూస్: ఏలూరు, సోమవారం ఉదయం 5:30 నుండే అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఉభయ గోదావరి జిల్లాల జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల సొమ్ము పెంచడంతోపాటు ఇంటి వద్దకే పంపిణీ చేస్తామని స్పష్టంగా చెప్పారని ఇచ్చిన హామీ మేరకు ఇంటి వద్దకు పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అనే ఏలూరు అసెంబ్లీ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఆదివారం ఉదయం 5:30 నుండే వన్ టౌన్ పరిధిలోని 11, 12 వ డివిజన్ లో 2 టౌన్ పరిధిలోని 35, 39, 42 వ డివిజన్లలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి, అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. స్వయంగా ఉమ్మడి కూటమి పార్టీల నేతలు తరలివచ్చి పెంచిన 7 వేల రూపాయలు పంపిణీ చేయడంతో పింఛనర్లు, లబ్దిదారులు, అవ్వా తాతలు, వితంతువులు, వికలాంగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పింఛన్ల మొత్తాన్ని 3000 నుంచి 4,000 కు పెంచుతానని చెప్పినట్లుగానే చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ హామీని నెరవేర్చేందుకు పూనుకున్నారని వారు వెల్లడించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అవ్వ తాతల కళ్ళల్లో వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. పింఛను మొత్తాన్ని కూటమీ ప్రభుత్వం వయోవృద్ధులకు 4 వేలకు, దివ్యాంగులకు 3000 చొప్పున పింఛన్ మొత్తాన్ని ఆరువేలకు పెంచడం వల్ల వారి జీవితాలకు ఆసరా లభించినట్లు అవుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో వైసీపీ అనుకూల అధికారులు కొన్ని డివిజన్ లో ఏవేవో కుంటి సాకులు చెప్పి పింఛన్లు తొలగించారని, వృద్ధులకు నరకాన్ని చూపారని రెడ్డి అప్పలనాయుడు గుర్తు చేశారు. ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని నాడు టిడిపి జనసేన ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోలేదన్నారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటివద్ద పింఛన్లు పంపిణీ చేయడానికి అన్ని రకాల అవకాశాలున్న అధికార యంత్రాంగం రెండు నెలలుగా అలా చేయలేదని విమర్శించారు. ఏప్రిల్ నెలలో మండుటెండలో వృద్ధులు దివ్యాంగులు వితంతువులను సచివాలయం వద్దకు రప్పించారన్నారు. ఇందుకు టిడిపి జనసేన కారణమనే భావన ప్రజల్లో కల్పించడానికి తద్వారా వైయస్సార్సీపీకి రాజకీయ ప్రయోజనం కలిగించాలనే కుట్రలు చేశారని వెల్లడించారు. సచివాలయ ఉద్యోగుల ద్వారానే ప్రస్తుత ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఊడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, మున్సిపల్ కమీషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ, వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల క్లస్టర్ ఇంచార్జీలు, డివిజన్ ఇంచార్జీలు నాయకులతో పాటు ఏలూరు జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, క్లస్టర్ ఇంచార్జీలు కూనిశెట్టి మురళి కృష్ణ, కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, నాయకులు సన్యాసిరావు, మానుపల్లి పవన్, ధనుం రెడ్డి, భాస్కర్ రావు తదితర నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు జనసైనికులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గర్భాన సత్తిబాబు



శతఘ్ని న్యూస్: పార్వతిపురం మన్యం జిల్లా, పాలకొండ మండలం, లుంబూరు, చిన్న మంగళాపురం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ జనసేన పార్టీ కూటమి ప్రభుత్వమని పేదవాళ్లకండగా ఉంటుందని, పేదవాడికేకష్టం వచ్చిన ఆదుకుంటుందని, కష్టాల్లో ఉన్నప్పుడు ముందుగా గుర్తించేది జనసేన కూటమి ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున, జనసేన, టిడిపి, బీజేపీ అభిమానులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## కింజరాపు అచ్చన్నాయుడుకి వినతి



శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి తా ళా బ తు ల పైడిరాజు తోటపల్లి గ్యారేజ్ ప్రాజెక్టు ద్వారా సుమారు 03 జిల్లాల పరిధిలో 18 మండలాలు 333 గ్రామాల రైతులకు సంబంధిత తోటపల్లి ప్రాజెక్ట్ సమస్యపై పూర్తిస్థాయిలో వివరించి రైతులు అందరికీ కూటమి పరిపాలన ఆధ్వర్యంలో వ్యవసాయం చేసుకునే రైతులు అందరికీ తమరు అండగా ఆశీర్వదించి, ఉన్నా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని, కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన అందిస్తారని విజ్ఞప్తి చేసుకున్నాం. అలానే కింజరాపు అచ్చం నాయుడు ప్రజలు మనకి సేవ చేసే భాగ్యం కల్పించారు, అలానే రైతన్నలు అందరికీ కూడా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు వరించాలని మనము అదే విధంగా ముందుకు వెళ్తున్నామని చాలా బాగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దూసి నాగేష్ కె సాయి తదితరులు పాల్గొన్నారు.

## భైరిపురం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెరకముడిదాం మండలం భైరీపురం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా తొలివిడత పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని భైరీపురం గ్రామ పంచాయతీలో ప్రారంభించిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కెంగువ ధనుంజయ, చీపురుపల్లి జనసేన పార్టీ ఐటీ కో-ఆర్డినేటర్ అగురు వినోద్ కుమార్, ఇంజీనీర్ అసిస్టెంట్ రామకృష్ణ. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కెంగువ నరసింహామూర్తి, పప్పుల కృష్ణ, కెంగువ మోహనరావు, కెంగువ పరిసిరాజు, సేనాపతి మణికంఠ, ఫెంక్షన్ దారులు ప్రజలు టీడీపీ కార్యకర్తలు ఎండీఏ నాయకులు జనసైనికులు, పాల్గొన్నారు.

## శాశ్వత బ్రిడ్జిని నిర్మించాలని జనసేన డిమాండ్




శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలంలో ములకలపల్లి నుండి రింగురెడ్డిపల్లి మీదుగా భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి వద్ద నూతన బ్రిడ్జ్ ఏర్పాటు చేయడం కోసం సదరు కాంట్రాక్టర్ ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిను తొలగించి అప్రోచ్ రహదారిని నిర్మించడం జరిగింది. అది రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి బ్రిడ్జిను పరిశీలించి మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ మాట్లాడుతూ ఈ అప్రోచ్ రోడ్డు కొట్టుకు పోవడం వలన మండల కేంద్రానికి రావడానికి ఇది ప్రధాన రహదారి కావడంతో ఆరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ 6 గ్రామాలలో నివసించే ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి, మరీ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది కాబట్టి అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన శాశ్వత బ్రిడ్జిని త్వరగా నిర్మించాలని స్థానిక ఎంఎల్ఏ మరియు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్, జిల్లా నాయకులు గరికే రాంబాబు, మండల ఉపాధ్యక్షులు పొడిచేటి చెన్నారావు, ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, మండల కార్యదర్శి బొక్క వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె పాషా, జనసైనికులు అరవింద్, సున్నం నాగబాబు, చెన్నారావు, చింతకాయల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024







## శ్రీ భగవాన్ స్వామి చిద్గగనానంద మహాస్వామి ఆలయ ప్రారంభం



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, జి.మాడుగుల మండలం, మొండికోట గ్రామంలో శ్రీ భగవాన్ స్వామి చిద్గగనానంద మహాస్వామి చిద్గగనానందమహర్షుల వారు స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి గ్రామస్తుల పిలుపు మేరకు, జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు గంగులయ్యకి ఘన సత్కారం చెయ్యడం జరిగింది. గ్రామస్తులు ఆధ్యాత్మిక చింతనతో గ్రామాల్లో అంత శుభం జరగాలని సిద్ధరిన మహర్షి నినాదాలతో మారు మోగింది ఆనందోత్సవాలతో పాల్గొని కార్యక్రమంలో పాల్గొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, హరి, నందు,అనేక మంది గ్రామ పెద్దలు మహిళలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మసాడి భీమన్న కార్యనిర్వహణ సభ్యులు తాంగుల రమేష్, త్రిమూర్తులు పాడేరు పట్టణ అధ్యక్షులు నగేష్, ఓలేషు, వీరమహిళ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిసిన పాడేరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, మండపేట నియోజకవర్గ శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరావు పాడేరు విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య ఇరువురు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఇష్టాగోష్టిగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ముఖ్యనాయకులు, జనసేన నాయకులు, నందోలి మురళీకృష్ణ, సీసాల భూపాల్ మజ్జి నగేష్ కుమార్, సి.హెచ్.అనిల్ కుమార్, సంతోష్ జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో పెన్షన్ల పంపిణీ

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం నియోజవర్గం, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ఎండీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పెన్షన్ ని సోమవారం ఉదయం 6:00 గంటల నుండి సచివాలయం సిబ్బంది సహాయంతో ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త దాసరి రాజు చేతుల మీదుగా పెంచిన పెన్షన్ మొత్తం 7000 రూ,వాళ్ళ అమ్మగారికి పెన్షన్ ఇవ్వడం జరిగింది.పెంచిన పెన్షన్ డబ్బులు తీసుకున్నప్పుడు ఆ తల్లి కళ్ళలో ఆనందం వర్ణనాతీతం. తదుపరి మున్సిపాలిటీ పలు వార్డుల్లో జనసేన పార్టీ వార్డ్ ఇంచార్జ్ లు సచివాలయ సిబ్బంది సహాయంతో పింఛన్లు ఇవ్వడం జరిగింది. తరువాత కాపాసు కుద్ది గ్రామంలో దాసరి రాజు చేతుల మీదుగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు,పింఛన్లు ఇవ్వడం జరిగింది.అనంతరం సోంపేట మండలం బారువ గ్రామంలో జరిగిన పింఛన్ కార్యక్రమం సమావేశంలో నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు, మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ దాసరి రాజు, ఇద్దరు చేతులు మీదుగా పెన్షన్లు ఇవ్వడం జరిగింది. తరువాత గ్రామ పెద్దలు, జనసేన, టిడిపి, బిజెపి, కూటమి నాయకులు ఇద్దరినీ పుష్ప గుచ్ఛం ఇచ్చి సాల్వలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ ఇంచార్జ్ లు రోకళ్ల భాస్కరరావు, దాసరి శేఖర్, కాలియ గౌడో, కర్రి నాగరాజు, రుక్మందర్, కోగేష్, హేమంతు, రాజు, వెంకట్, సంతోష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ముప్పాళ్ళ పెన్షన్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, ముప్పాళ్ళ మండలం ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకటవ తారీఖున తాత అవ్వలకు ఏప్రిల్ మే జూన్ వెయ్యి రూపాయలు చొప్పున అలాగే జూలై నెలలో ఇచ్చే 4000 పెన్షన్ తో కలిపి 7000 రూపాయలు ఇస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హామీ ఇవ్వడం జరిగింది. ఏదైతే హామీ ఇచ్చారో ఆ హామీని నెరవేర్చి ఈరోజు ప్రతి అవ్వకు తాతకు కూడా ₹7,000 పింఛన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు దమ్మాలపాడు గ్రామంలో ప్రతి అవ్వకు తాత కూడా 7000 పింఛన్లను అధికారులతో కలిసి జనసేన తెలుగుదేశం నాయకులు అవ్వ తాతల చేతికి ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్ మరియు ముప్పాళ్ళ జెడ్పిటిసి సిరిగిరి చంద్రకళ, సిరిగిరి వెంకటరావు, దమ్మాలపాడు గ్రామ సర్పంచ్ కుమ్మరి ఏడుకొండలు, ఎంపీటీసీ కళ్ళం కోటిరెడ్డి మరియు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## పైడికొండలో ఉదయం 6 గంటలకే మొదలైన ఎన్.టీ.ఆర్ పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: తుని నియోజకవర్గం, తొండంగి మండలం, పైడికొండ గ్రామంలో సోమవారం ఉదయం 6 గంటలకే పెన్షన్ పంపిణి కార్యక్రమం హట్టహసంగా మొదలైంది. ఎండీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 4000/– వేల రూపాయలు మరియు అదనంగా మూడు నెలల ముందు నుండి నెలకి 1000/–రూపాయలు చొప్పున ఇస్తానని 3000/– కలిపి ఈరోజు వృద్ధులకు, వితంతువులకు 7000/– రూపాయలు పెన్షన్ ఇవ్వటం జరిగింది. అలాగే వికలాంగులకు 6000/– రూపాయలు పెన్షన్ కూడా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో పైడికొండ జనసేన నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యటం జరిగింది.

## ముట్లూరు గ్రామంలో పింఛను పంపిణీ



శతఘ్ని న్యూస్: ముట్లూరు గ్రామంలో వృధ్ధులకు ఎన్.టీ.ఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముట్లూరు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఫించన్లు పంపిణీ చేయటం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 02 జూలై 2024





## ఇచ్చిన మాట నిలపెట్టుకున్న ఉమ్మడి ప్రభుత్వం





శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం సిఖబడీ పంచాయతిలో సోమవారం ఉదయం చంద్రన్న పించన్ కానుక ఇవ్వడం జరిగింది. గతంలో 1000 రూపాయలుగా ఉన్న పింఛను కానుకను ఒక్కసారి 2000 రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుదే. తర్వాత వైఎస్ఆర్సీపీ హయాంలో 2000 రూపాయలుగా ఉన్న పింఛను 3000 రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు కాలం వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా తీసుకున్న చర్యలలో భాగంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార మహోత్సవం తదనంతరం ఇచ్చిన హామీలను అమలు చేయుటకు గాను రెండవ సంతకం ప్రకారం ప్రస్తుతం ఇస్తున్న 3000 రూపాయలు పింఛను కానుకను ఒకేసారి 4000 రూపాయలకు పెంచుతూ ఏప్రిల్, మే, జూన్, బకాయలు మరియు జూలై నెలలో కలిపిన 1000 రూపాయలు ఒకేసారి ఏకమొత్తంలో 7000 రూపాయలు విడుదల చేసి పింఛను దారులకు అందజేసిన ఘనత మన ఉమ్మడి ప్రభుత్వానిదే. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో అందిస్తున్న ఘనత ప్రస్తుత తెలుగుదేశం, జనసేనా,బి.జే.పి కూటమి ప్రభుత్వానిదే. ప్రభుత్వాన్ని స్థాపించిన మొదటి నెల నుండే రాష్ట్రంలో గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంత పెద్ద మొత్తంలో సంక్షేమ పథకాలు అందిస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరిలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దాసర రామారావునాయుడు & నియోజకవర్గ మహిళా ఉపాధ్యాక్షరాలు దాసర జ్యోతిర్మయి & జనసేన ఐటీ కో-ఆర్డినేటర్ రంజిత్ కుమార్ & క్లస్టర్ ఇన్చార్జి తాతబాబు సత్యనారాయణ, గ్రామ పంచాయితీ పెద్దలు & కార్యకర్తలు జనసైనికులు, అధికారులు పాల్గొని ఈ చంద్రన్న పింఛను కానుక కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## 30 వ వార్డ్ ప్రశాంత్ నగర్లో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: మదనపల్లె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇచ్చిన హామీల మేరకు పెంచిన పెన్షన్లు ఏప్రిల్, మే, జూన్ నెల కలిపి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 7000 రూపాయలు మదనపల్లి నియోజకవర్గం 30 వ వార్డ్ ప్రశాంత్ నగర్ లో జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు, రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్, శ్రీమతి దారం అనిత, సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్ టిడిపి నాయకులు దుబ్బిగాళ్ల భాస్కర్, మస్తాన్ చెన్నారెడ్డి, సచివాలయ సిబ్బంది అభిషేక్, రమేష్ ప్రవీణ్ రాయల్, నౌజియా, సత్తారఖాన్ ఫంక్షన్ దార్లకు మంజూరు అయిన పెన్షన్లను జనసేన-టిడిపి నాయకులు ద్వారా ఇవ్వడం జరిగినది.

## 94 వ వార్డులో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: పెందుర్తి, ఉదయం 6 గంటల నుండి జీవీఎంసీ 94 వార్డు పురుషోత్తపురంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి శాసనసభ్యులు మనందరి ప్రియతమ నాయకులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు సోమవారం 94 వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీను చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు పాల్గొనడం జరిగింది.

## 42వ డివిజన్ ప్రియదర్శని కాలనీలో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్ లో తిరుపతి అనూష ఆధ్వర్యంలో ప్రియదర్శిని కాలనీలో పర్యటనలో భాగంగా శాసనసభ్యులు ఎలమంచిలి సత్యనారాయణ చౌదరి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా.సుజనా చౌదరి మాట్లాడుతూ ఎన్డీఏ గవర్నమెంట్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గత మూడు నెలలు 1000 రూపాయలు తోపాటు ఈ నెల 4000 రూపాయలు కలిపి 7000 రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కడ పెండింగ్ పెన్షన్స్ ఉండకుండా ప్రతి ఒక్క లబ్దిదారికి చేకూర్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగులమీర, అడ్డూరి శ్రీరామ్, ఎంఎస్ బేగ్, తిరుపతి సురేష్,నేలకూర్తి వెంకట రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంతవేలూరు పంచాయతీలో పింఛను పంపిణీ



శతఘ్ని న్యూస్: సత్యవేడు, జనసేన, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మరియు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నిర్ణయానుసారం సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జ్ కొప్పుల లావణ్య కుమార్ నాయకత్వంలో వరదయ్యపాలెం మండల సంతవేలూరు పంచాయతీలో సోమవారం పంచాయతీ సిబ్బందితో కలిసి మండల అధ్యక్షులు చిరంజీవి యాదవ్ ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను 1000 చెప్పున జులై నెలకు 4000 రూపాయలు మొత్తం 7000 రూపాయలు అవ్వ తాతలకు పింఛను ఇంటి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన-టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పాపంపేట గ్రామంలో పెన్షన్ పంపిణీ



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టాం మండలం, వండువ పంచాయతీ పాపంపేట గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాపమ్మ పేట గ్రామ జనసేన నాయుకులు జనసైనికులు ఈసందర్భంగా పాపమ్మపేట గ్రామ జనసేన నాయుకులు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నెలకు 4000 కు పెరిగిన పెన్షన్ ఏప్రిల్ నుండి బకాయిలతో పాటుగా లబ్ధిదారులకు మొత్తంగా 7000 రూపాయలు వికలాంగులకు 3,000 నుంచి 6,000 రూపాయిలు పెన్షన్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వంది అని, ఇక నుండి పేద ప్రజలు జీవితాల్లో వెలుగును నింపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేయ్యడం జరిగింది.

## తగు న్యాయం జరిగేలా కృషిచేస్తాం: చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి వారి సమస్యలను తీసుకు వెళ్ళమని మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద బాధితులు ఇస్తున్న అర్జీలను స్వీకరించి, వారికి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చిన జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ మరియు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు.